PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 50 | విజయవాడ, బుధవారం 20 సెప్టెంబర్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 20 September 2023 | Rs

నేటి నుంచి ఉక్కు రక్షణ బైకు యాత్ర

- విశాఖలో ప్రారంభించనున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

లోపలి పేజీలో..

రాష్ట్ర ఉత్సవంగా మొల్ల జయంతి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రముఖ కవయిత్రి మొల్ల (ఆటుకూరి మొల్లమాంబ) జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతియేటా మార్చి 13న ఆమె జయంతిని రాష్ట్ర స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్సవాన్ని తగిన విధంగా నిర్వహించేందుకు అన్ని శాఖలూ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ ఉత్సవానికి అయ్యే వ్యయాన్ని ఆయా శాఖలు తమకు కేటాయించిన బడ్జెట్ నిధుల నుంచే భరించాలని సూచించింది. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఇందుకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద స్విచ్ ఆన్‌చేసి చెరువులకు నీటిని విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి

2029 నుండి మహిళా రిజర్వేషన్లు?

- అమలులో 15 ఏళ్ల పాటే
- లోక్‌సభ ముందుకు బిల్లు
- నేడు చర్చ

న్యూఢిల్లీ : చట్ట సభల్లో మహిళలకు 33శాతం సీట్లు కేటాయించే రిజర్వేషన్ల బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చింది. అయితే, ఈ బిల్లు వల్ల తక్షణమే మహిళా లోకానికి జరిగే ప్రయోజనం ఏమీ లేదు. బిల్లులో పేర్కొన్న అంశాల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన సకాలంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తయి, ఎటువంటి న్యాయపరమైన వివాదాలు తలెత్తకుండా ఉంటే 2029 ఎన్నికల నాటికి రిజర్వేషన్లు అమలులోకి వచ్చే అవకాశం ఉంది. అప్పుడు కూడా దిగువ సభలకే రిజర్వేషన్లను పరిమితం చేశారు. రాష్ట్రాలలో శాసనసభకు, కేంద్రంలో లోక్‌సభకు మాత్రమే నూతన బిల్లు ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ బిల్లు అమలులోకి వచ్చిన తరువాత 33 శాతం రిజర్వేషన్లు 15 సంవత్సరాలు మాత్రమే అమలులో ఉంటాయి. ఆ తరువాత సమీక్షించి నిర్ణయం తీసుకుంటారు.

శాసనమండలుల, రాజ్యసభకు ఈ బిల్లు వర్తించదు. మరోవైపు ఒబిసిలను విస్మరించారంటూ ఇప్పటికే నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంటు నూతన భవనంలో మంగళవారం జరిగిన మొట్టమొదటి సమావేశంలోనే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. నారి శక్తి వందన్ అభియాన్ పేరుతో రూపొందించిన ఈ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. న్యాయశాఖ మంత్రి బిల్లును ప్రవేశపెట్టడానికి ముందు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ ఈ బిల్లుతో కొత్త చరిత్రను రాస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 19 దేశ చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందని అన్నారు. బిల్లుపై లోక్‌సభలో నేడు (బుధవారం) చర్చ, ఓటింగ్ జరగనుంది. లోక్‌సభ ఆమోదం అనంతరం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మహిళాబిల్లు 2010లోనే రాజ్యసభలో ఆమోదం పొందింది. అయితే, తాజాగా క్యాబినెట్ ఆమోదం పొందిన బిల్లు 2010 నాటిది కాదని, కేంద్రం కొత్తగా రాజ్యాంగానికి సవరణ ప్రతిపాదించిందని, అందువల్ల రాజ్యసభ ఆమోదం కూడా తప్పనిసరి అని అధికారవర్గాలు తెలిపాయి. వాస్తవానికి 1996లో హెచ్‌డి దేవగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల బిల్లును తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తరువాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వాలు కూడా లోక్‌సభలో ప్రవేశపెట్టినప్పటికీ ఆమోదానికి నోచుకోలేదు.

పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో సోనియా గాంధీ, ఖర్గేలతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ

బిల్లులో ఏముంది....?

తాజా బిల్లు ప్రకారం లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడవ వంతు సీట్లను మహిళలకు కేటాయిస్తారు. ఢిల్లీ అసెంబ్లీకి కూడా ఈ బిల్లు వర్తిస్తుంది. ఆరు పేజీల ఈ ప్రతిపాదిత బిల్లులో లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకు మూడో వంతు సీట్లను రిజర్వు చేయాలని, ప్రత్యక్ష ఎన్నికల ద్వారా వీటిని భర్తీ చేయాలని పేర్కొన్నారు. రాజ్యసభకు, రాష్ట్రాల శాసనమండలికి ఈ కోటా వర్తించదని స్పష్టం చేశారు. ఈ కోటాలోనే ఎస్‌సి, ఎస్టీలకు మూడవ వంతు సీట్లను మిగతా 2లో

మరో జుమ్లా కాకూడదు : ఏచూరి

మహిళా రిజర్వేషన్ల బిల్లు 2024 ఎన్నికలకు ముందు ఓటర్లను మభ్యపెట్టడానికి ఉద్దేశించిన మరో మోడీ జుమ్లా కాకూడదన్న ఆకాంక్షను సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వ్యక్తం చేశారు. ఈ మేరకు చేసిన ట్వీట్‌లో 'ఇది ఎప్పుడు ఆమోదం పొందినా తదుపరి జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తరువాతే 2029నాటికి అమలులోకి వస్తాయి' అని పేర్కొన్నారు. 'ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ల బిల్లు వచ్చింది. 2014 ఎన్నికల ప్రచార సమయంలో తాను ప్రధాని అయితే మొట్టమొదటి ఈ బిల్లునే తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు 10 సంవత్సరాల సమయం గడిచింది. ఈ బిల్లుకోసం 25 సంవత్సరాల సుదీర్ఘ సమయం వేచి చూశాం' అని పేర్కొన్న ఆయన 2010లో రాజ్యసభ సభ్యునిగా బిల్లు ఆమోదం కోసం ఓటు వేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.

అబద్ధాలను నమ్మొద్దు

- రాష్ట్రంలో అభివృద్ధి, మార్పును గమనించండి
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- 77 చెరువులకు నీటిని నింపే కార్యక్రమానికి శ్రీకారం

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

ప్రతిపక్షాలు చెప్పే అబద్ధాలు నమ్మొద్దని, గత ప్రభుత్వానికీ, ఈ ప్రభుత్వానికీ మార్పును, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. తొలుత ఓర్వకల్లు విమానాశ్రయం నుండి కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం ఆలంకొండ హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ 77 చెరువులకు నీరు నింపే కార్యక్రమంలో భాగంగా పంప్‌హౌస్‌ను ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా నంద్యాల జిల్లా డోన్ చేరుకుని బహిరంగ సభలో ప్రసంగించారు. 77 చెరువులకు 90 రోజుల్లో 1.42 టిఎంసిల నీటిని నింపే కార్యక్రమం చేపడుతున్నామని ప్రకటించారు. పక్కనే శ్రీశైలం రిజర్వాయర్ ఉన్నా మెట్ట ప్రాంతాలకు నీరందని దారుణ స్థితి ఉందని, దీనిపై గతంలో ఎవరూ పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఎన్నికల ముందు మోసం చేసేందుకు గత ప్రభుత్వం జిఒ ఇచ్చిందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెరువులకు నీళ్లు నింపే ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని వివరించారు. అనేక రకాలుగా ఉపయోగపడుతున్న గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యం పెంచామన్నారు. అదనంగా నీళ్లు కేటాయించామని తెలిపారు. తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు... హంద్రీనీవాకు రూ.13 కోట్లు ఖర్చు మాత్రమే చేశారని అన్నారు. రాజశేఖరరెడ్డి రూ.6 వేల కోట్లు ఖర్చు చేశారు కాబట్టే ఈ రోజు లిఫ్టుల ద్వారా చెరువులకు నీళ్లు నింపుకోగలుగుతున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం నుండి 800 అడుగులకే నీళ్లు తీసుకునేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అక్టోబరులో వెలిగొండ రెండో టన్నెల్ జాతికి అంకితం చేస్తామన్నారు. ఎన్నికలకు వెళ్లేటప్పుడు ఈ ప్రభుత్వంలో మంచి జరిగిందా? లేదా? అని మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలన్నారు. పారదర్శకంగా ప్రతి ఒక్కరికీ మంచి జరుగుతోందని, వ్యవసాయం, విద్య, వైద్యం, ఏ రంగం తీసుకున్నా తమ ప్రభుత్వానికి మిగతా 2లో

గవర్నరుకు అస్వస్థత

- సిఎం పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురయ్యారు. కడుపు నొప్పితో బాధపడుతూ తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రిలో సోమవారం చేరారు. గవర్నరు ఆక్యూట్ అపెండిసైటిస్‌తో బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. రోబో సాయంతో ఆయనకు చేసిన అపెండెక్టమీ అనే సర్జరీ విజయవంతమైంది. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు మణిపాల్ ఆస్పత్రి హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి గవర్నరును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

హైకోర్టులో ముగిసిన వాదనలు

- చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్
- ఎసిబి కోర్టులో మరో పిటి వారెంటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



స్కిల్ డెవలప్‌మెంట్ కేసును కొట్టేయాలని కోరుతూ టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై ఎపి హైకోర్టులో సుదీర్ఘంగా సాగిన వాదప్రతి వాదనలు మంగళవారం ముగిశాయి. దీంతో తీర్పును రిజర్వులో పెడుతున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. మరోవైపు ఎసిబి కోర్టుల్లోనూ కస్టడి, బెయిల్ పిటిషన్ల విచారణ వాయిదా పడింది. వీటి విచారణ జరుగుతుండగానే ఫైబర్ నెట్ కేసుకు సంబంధించి మరో పిటి వారెంటును ఎసిబికోర్టులో సిఐడి దాఖలు చేసింది. హైకోర్టులో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు మొదలైన విచారణ సాయంత్రం కోర్టు సమయం ముగిసిన తర్వాత కూడా కొనసాగింది. వాదనల సమయంలో కోర్టు హాలు కిక్కిరిసిపోయింది. లండన్‌లో ఉన్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హరీష్‌సాల్వే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వాదనలు వినిపించారు.

ఎఫ్‌ఐఆర్ చెల్లదు : చంద్రబాబు లాయర్లు

చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,సిద్ధార్థ లూథ్రాలు వాదనలు వినిపించారు. 'స్కాంలో 2021లో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కాబట్టి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అవినీతి నిరోధక చట్టంలోని 17ఏ కింద గవర్నర్ అనుమతిని ముందుగా తీసుకోవాలి. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అదుపులోకి తీసుకోవడం చెల్లదు. స్కాం 2014లో జరిగింది. కాబట్టి, చంద్రబాబు విచారణకు గవర్నర్ అనుమతి అవసరం లేదని పోలీసులు చెప్పడం చట్ట వ్యతిరేకంగా ప్రకటించాలి. ఎఫ్‌ఐఆర్ ఎప్పుడు నమోదు చేశారన్నదే ముఖ్యం. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు. 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో రాజకీయ ఉద్దేశంతో కేసు బనాయించారు. ఇప్పటికే దర్యాప్తు పూర్తి అయ్యింది. సాక్ష్యాల సేకరణ జరిగిందని చెబుతూనే బెయిల్ ఇవ్వొద్దని పోలీసులు వాదించడం విడ్డూరంగా ఉంది. సాక్ష్యాలను సేకరణ పూర్తి అయ్యాక వాటిని తారుమారు చేయడం ధ్వంసం చేయడం లేదా సాక్షులను ప్రభావితం చేయడం అనే అంశాలు తలెత్తవు. ఇన్వాయిస్‌ల విషయం పూర్తిగా ఆయా కంపెనీల అంతర్గత విషయం. సిఐడి జోక్యం చట్ట వ్యతిరేకం. చంద్రబాబుపై కేసును కొట్టేయాలి' అని వాదించారు.

కీలక ఆధారాలున్నాయి... రాష్ట్ర ప్రభుత్వ వాదన

రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహిత్గ, రంజిత్ కుమార్, అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. 'ఈ కేసులో ఎఫ్‌ఐఆర్ నమోదుకు ముందు గవర్నర్ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. ఉద్దేశపూర్వకంగా స్కాంకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. స్కాం ద్వారా వందల కోట్ల రూపాయల ప్రజాధనం లూటీ అయ్యింది. చంద్రబాబు నిర్వాకం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.371 కోట్ల మేర నష్టం జరిగిందనేందుకు కీలక ఆధారాలు ఉన్నాయి. అన్ని ఆధారాల సేకరణ తర్వాతే చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంపై ఐటి,ఇడి లు కూడా దర్యాప్తు ప్రారంభించాయి. రాజకీయ కక్షతో కేసు పెట్టారని చంద్రబాబు తప్పించుకోవాలని చూస్తున్నారు. స్కాంపై దర్యాప్తు పూర్తికాలేదు. దర్యాప్తును అడ్డుకునే తరహాలో ఏవిధమైన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయవద్దు' మిగతా 5లో

సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు అనుబంధ అంగన్‌వాడీ సంఘాల నాయకులు సుబ్బరావమ్మ, జె లలిత, విఆర్ జ్యోతి తదితరులు

సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

25న అంగన్‌వాడీల మహాధర్నా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు) పేర్కొంది. విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మూడు యూనియన్ల ప్రధాన నేతలు కె సుబ్బరావమ్మ, జె లలిత, విఆర్ జ్యోతి మీడియాతో మాట్లాడారు. మూడు యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్, హెల్పర్స్ అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల యాప్‌లను రద్దు చేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించేలా చేయాలని, తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని, ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్‌గా ఇవ్వాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. మినీ వర్కర్స్ అందరినీ తక్షణమే మెయిన్ వర్కర్స్‌గా గుర్తించాలని, నాణ్యమైన సరుకులు లబ్ధిదారులకు సరిపోయేంతగా కచ్చితమైన కొలతలతో ప్రతినెలా 5వ తేదీలోపు సెంటర్లకు అందజేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో జె హెల్డాజి, భారతి పాల్గొన్నారు.

లష్కరే తొయిబా కమాండర్ హతం

- అనంతనాగ్‌లో ఏడు రోజుల పాటు సాగిన ఎన్‌కౌంటర్
- మొత్తంగా ఆరుగురి మృతి

శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశంలో మంగళవారం లష్కర్ తొయిబా కమాండర్ ఉజైర్ ఖాన్ సహా ఇద్దరు ఉగ్రవాదులు, ఒక జవాన్ మృతదేహాలను కనుగొన్నారు.. భద్రత సిబ్బందికి, ఉగ్రవాదులకు మధ్య సాగిన ఈ ఎన్‌కౌంటర్ ఏడు రోజుల పాటు జరగడం విశేషం. జిల్లాలోని కొకెర్నాగ్ ప్రాంతంలోని గడూల్ పర్వతం వద్ద బుధవారం తెల్లవారు జామున ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్ మంగళవారం వరకూ జరిగింది. గత దశాబ్దకాలంలో సుదీర్ఘంగా జరిగిన ఎన్‌కౌంటర్ ఇదేనని సమాచారం. ఈ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా కమాండర్ ఉజైర్ ఖాన్ హతమార్చామని, ఎన్‌కౌంటర్ ముగిసిందని అడిషన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఎడిజిపి) విజయ్ కుమార్ మంగళవారం ధ్రువీకరించారు. అయితే ఇప్పటికీ గాలింపు కొనసాగుతోందని, ప్రజలు అటువైపుగా వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాల్పులు ముగిసిన తర్వాత భద్రతా సిబ్బంది ఉగ్రవాదులకు చెందిన రెండు మృతదేహాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు మృతదేహాల్లో ఒకటి ఉజైర్ ఖాన్‌ది అని తెలిపారు. మంగళవారం దొరికిన జవాన్ మృతదేహాన్ని పంజాబ్‌కు చెందిన సిపాయి ప్రదీప్ కుమార్ కూడా గుర్తించారు.

కొకెర్నాగ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో భారత సైన్యం, జమ్ముకాశ్మీర్ పోలీసులు నుంచి తనిఖీలు ప్రారంభించారు. వీరిపై ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించడంతో ఈ ఎన్‌కౌంటర్ ప్రారంభమయింది. బుధవారం ఉగ్రవాదుల కాల్పుల్లో కర్నల్ మన్‌ప్రీత్ సింగ్‌తోపాటు మేజర్ ఆశిష్ ధోనక్, జమ్ముకాశ్మీర్ పోలీసు విభాగానికి చెందిన డిఎస్‌పి హుమయూన్ భట్ మరణించారు.. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తంగా ఆరుగురు మరణించగా, ఇందులో నలుగురు భద్రతా సిబ్బంది, మరో ఇద్దరు ఉగ్రవాదులు. ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన లష్కర్ తొయిబా కమాండర్ ఉజైర్ ఖాన్ అనంత్‌నాగ్ ప్రాంతానికి చెందిన వ్యక్తే. అయితే ఇతను 26 జులై 2022 నుంచి ఆచూకీ లేదని తెలుస్తోంది.

ఎల్‌ఐసి ఏజెంట్లకు గ్రాట్యుటీ పెంపు

- ఉద్యోగుల 30% కుటుంబ పెన్షన్
- ఆర్థిక శాఖ నిర్ణయం

టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ

- లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన సిఎం జగన్

అసెంబ్లీ నిర్వహణపై సర్కారు విస్తృత కసరత్తు

- నోడల్ అధికారుల నియామకం

లోపలి పేజీలో..

భారత్, కెనడా మధ్య దౌత్య సంక్షోభం

- ఖలిస్థానీ నేత హత్య నేపథ్యంలో ఉద్రిక్తత
- రాయబారులపై పరస్పర బహిష్కరణ వేటు

న్యూఢిల్లీ : భారత్–కెనడా దేశాల మధ్య తీవ్రస్థాయిలో దౌత్య సంక్షోభం నెలకొంది. కెనడాలోని సర్రే ప్రాంతంలో ఖలిస్థానీ ప్రముఖ నాయకడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఇటీవల హత్యకు గురయ్యారు. ఈ దారుణం వెనుక భారత ప్రభుత్వ పాత్ర ఉందని ఆరోపిస్తూ కెనడా ప్రభుత్వం తొలుత చర్యలకు దిగింది. భారత సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించింది. అయితే కెనడా వాదనలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. కెనడా చర్యకు ప్రతి చర్యగా ఆ దేశానికి చెందిన సీనియర్ దౌత్యవేత్తను కేంద్రం బహిష్కరించింది. ఐదు రోజుల్లోగా భారత్ విడిచివెళ్లాల్సిందిగా మంగళవారం ఆదేశించింది. జూన్ నెలలో కెనడాలోని సర్రే ప్రాంతంలో నిజ్జర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. నిజ్జర్ హత్య గురించి సోమవారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ఒక ప్రకటన చేశారు. నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందని తెలిపారు.

ఇటువంటి చర్యలు ఎట్టిపరిస్థితు ల్లోనూ ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. అలాగే, కెనడాలో ఉన్న భారత దౌత్యకార్యాలయంలోని రీసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్ అధికారి పవన్ కుమార్ రాయ్‌ను దేశాన్ని వీడి వెళ్లాల్సిందిగా బహిష్కరించినట్లు కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలి పార్లమెంట్‌కు తెలిపారు. ట్రూడో ప్రభుత్వం ఆరోపణలను కొట్టిపారేసిన భారత్ కూడా తీవ్రస్థాయిలో ప్రతి స్పందన తెలియజేసింది. భారత్‌లోని కెనడా హైకమిషనర్ అయిన కామెరూన్ మెక్‌కేకు కేంద్ర విదేశాంగ శాఖ మంగళవారం సమన్లు జారీ చేసింది.

దీంతో ఉదయం న్యూఢిల్లీలోని సౌత్‌బ్లాక్‌లో గల విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయానికి మెక్‌కే చేరుకున్నారు. మెక్‌కేకు భారత్‌లోని సీనియర్ కెనడియన్ దౌత్యవేత్తను బహిష్కరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని విదేశాంగ తెలిపింది. ఐదు రోజుల్లోగా ఆ దౌత్యవేత్త దేశాన్ని వీడి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది.

త్వరలో ట్విట్టర్ వాత..!

- సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించాల్సిందే

వాషింగ్టన్ : ప్రముఖ సామాజిక మీడియా దిగ్గజం ట్విట్టర్ (ఎక్స్) యూజర్లకు వాత పెట్టనుంది. ప్రతి వినియోగదారుడూ నెలకు సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించాల్సి రానుంది. ఈ విషయాన్ని స్వయంగా ఎక్స్ అధినేత ఎలన్ మస్క్ వెల్లడించారు. మస్క్ సబ్‌స్క్రిప్షన్ ఫీజును అమలు చేయనున్నట్లు ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యాహుతో జరిగిన భేటీలో మస్క్ తెలిపారు. ఎక్స్‌ను వాడే వారు ప్రతినెలా ఎంతో కొంత చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే ఎంత మొత్తమనేది ఆయన వెల్లడించలేదు. ఎక్స్‌లో ప్రస్తుతం 55 కోట్ల నెలవారి వినియోగదారులు ఉండగా.. రోజుకు సగటున 10–20 కోట్ల పోస్టులు పెడుతుంటారన్నారు. ప్రస్తుతం బ్లూటిక్ సబ్‌స్రిప్షన్ అయినా ఎక్స్ ప్రీమియం కోసం ప్రతినెలా రూ.900 వసూలు చేస్తోంది. త్వరలోనే ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ లేనివారి నుంచి కూడా ఛార్జ్ వసూలు చేయాలనేది ఎలన్ మస్క్ నిర్ణయంగా ఉంది. అదే జరిగితే ఎక్స్ వాడకం దారులు భారీగా తగ్గిపోయే ప్రమాదం ఉంది.

7వ రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-98 అభ్యర్థుల రిలే దీక్షలు మంగళవారం 7వ రోజుకు చేరుకున్నాయి. విజయవాడలోని ధర్నాచౌక్‌లో రిలే దీక్షల వద్దకు ఐద్వా రాష్ట్ర క్యారదర్శి రమాదేవి, కెవిపిఎస్ రాష్ట్ర సభ్యులు చింతల శ్రీనివాస్ వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు డిఎస్‌సి-98 అభ్యర్థులందరికీ న్యాయం చేస్తానని చెప్పి... అధికారంలోకి వచ్చాక కొంతమందికి అన్యాయం చేశారన్నారు. ఉద్యోగాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదామ్, పులివెందుల రమేష్, రామారావు, ఎస్తేర్ అమ్మ, సుగుణ కుమారి, జీవన్ రాజు, శ్రీనివాస్‌రావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వానిది అసత్య ప్రచారం

- పిఎసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిల్క్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తొలి నుంచి అసత్య ప్రచారం చేస్తూ, న్యాయస్థానాలకూ అసత్యాలు, అర్ధ సత్యాలే చెబుతోందని, ఈ పరిస్థితులలో ప్రజలు వాస్తవాలు తెలుకోవాలని టిడిపి ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కేసులో మూలధారమని ప్రభుత్వం, సిఐడి చెబుతున్న ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్ ప్రైవేటు సంస్థ అయిన శరత్ అసోసియేట్స్ చేసిందన్నారు. సదరు సంస్థ, ఐవిఎస్ అసోసియేట్స్ అనే సంస్థ ఒకే కంప్యూటర్ వినియోగిస్తూ.. ప్రభుత్వానికి పనిచేస్తాయన్నారు.

చంద్రబాబు అరెస్టు కక్షపూరిత చర్య అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలను హౌస్ అరెస్టులు చేయడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్ని, మత విశ్వాసాలను అవమానించే చర్యగా యనమల రామకృష్ణుడు అభివర్ణించారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రార్థించేందుకు వెళ్తున్న టిడిపి నేతలను అడ్డుకోవడం జగన్ దుర్మార్గ పాలనకు నిదర్శనమన్నారు.

నటుడు నవదీప్ ఇంట్లో నార్కోటిక్ బ్యూరో సోదాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాదాపూర్ డ్రగ్స్ కేసులో నిందితుడిగా ఉన్న టాలీవుడ్ నటుడు నవదీప్ ఇంట్లో సోమవారం నార్కోటిక్ బ్యూరో సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో నవదీప్ ఇంట్లో లేరని తెలిసింది. ఈ కేసులో అరెస్టయిన నవదీప్ స్నేహితుడు రామ్‌చంద్ ఇచ్చిన సమాచారం మేరకు ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించారు. కాగా, ఇప్పటికే ఈ కేసులో అతన్ని అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే.

మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న ఫ్లాట్‌లో గత నెల 31న జరిగిన డ్రగ్ పార్టీలో ఎనిమిది మంది నిందితులను నార్కోటిక్ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. వారిలో నైజీరియన్లతో పాటు టాలీవుడ్‌కు చెందిన వాళ్లు ఉన్నారు. ఈ కేసులో పట్టుబడిన రామ్‌చంద్ విచారణలోనే నటుడు నవదీప్ పేరు వెలుగులోకి వచ్చింది. నవదీప్, రామ్‌చంద్‌లు ఇతరులతో కలిసి డ్రగ్స్ సేవించినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు.

కాపలాగా ఉన్న వృద్ధుడు దారుణ హత్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్ (ప్రకాశం జిల్లా) : గొర్రెల దొడ్డి వద్ద కాపలాకు వెళ్లిన ఓ వృద్ధుడు దారుణహత్యకు గురయ్యారు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా మార్కాపురం మండలంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఇడుపూరు గ్రామానికి చెందిన ఎస్.చెన్నయ్య (62) వ్యవసాయ చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజులాగే సోమవారం రాత్రి గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న గొర్రెల దొడ్డి వద్ద కాపలా కోసం తన కుమారుడితో కలిసి వెళ్లారు. కొంత సమయం తరువాత ఆయన కుమారుడు ఇంటికి వెళ్లడంతో చెన్నయ్య ఒక్కరే కాపలాగా ఉన్నారు. మంగళవారం ఉదయం చెన్నయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గొర్రెల దొడ్డి వద్దకు వెళ్లగా చెన్నయ్య మంచంపై రక్తపు మడుగులో పడి మృతి చెంది ఉన్నారు. కుటుంబ సభ్యులు సమాచారం మేరకు మార్కాపురం ఇన్‌ఛార్జి డిఎస్‌పి విక్రమ్ శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ ఎం.వెంకటేశ్వరనాయక్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గొర్రెలను దొంగతనం చేసేందుకు వచ్చిన దుండగులు హత్య చేశారా? కుటుంబ సభ్యులే హతమార్చారా? అనేది తెలియాల్సి ఉంది.

లఖింపూర్ ఖేరీ ఘటనకు బాధ్యులైన

కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలి

- 3న మండల, జిల్లా కేంద్రాల్లో నిరసనలు
- ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లఖింపూర్ ఖేరీ ఘటనకు బాధ్యులైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్‌మిశ్రాను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని, రైతుపై కాల్పులు జరిపి వాహనాలతో తొక్కించి చంపిన ఆశిష్ మిశ్రాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి డిమాండ్ చేసింది. అక్టోబరు 3న మండల, జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేయాలని, నవంబరు 26, 27, 28 తేదీల్లో రాజ్‌భవన్ ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరరావు, ఎపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. లఖింపూర్ ఖేరీ ఘటన జరిగి ఏడాదవుతున్నా.. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా అక్టోబరు 3న బ్లాక్‌డేగా పాటించనున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలు అమలు చేయలేదని, దేశాభివృద్ధికి దోహదపడే అంశాలు కాకుండా దేశ వినాశనానికి పనికొచ్చే విధానాలు అవలంభిస్తోందని వారు విమర్శించారు. మోడీ పాలనలో నిరుద్యోగం తాండవిస్తోందని, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు తూట్లు పొడిచేలా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దారుణమన్నారు. సామాన్యులకు ఎటువంటి మేలు జరగకపోగా, దేశ సంపదను కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతోందన్నారు. మీడియా సమావేశంలో ఆలిండియా కిసాన్ మోర్చా వర్కింగ్ ప్రెసిడెంట్ వై కేశవరావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్ర నరేంద్రరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జమలయ్య, తెలుగు రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు కల్లం రాజశేఖర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, ఎంకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కిసాన్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు

సిఎస్‌తో ఎఐఐబి బృందం భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఎఐఐబి) సహాయంతో చేపట్టిన ఎపి రూరల్ రోడ్డు ప్రాజెక్టు (ఎపిఆర్‌ఆర్‌పి) పనుల నాణ్యతపై ఆ బ్యాంకు ప్రతినిధి బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. అంతేకాకుండా బ్యాంకు సహాయంతో చేపట్టిన ఉత్తయ ప్రాజెక్టుగా కితాబిచ్చింది. విజయవాడలోని క్యాంపు కార్యాలంలో మంగళవారం సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డితో ఫరహద్ అహ్మద్ నేతృత్వంలోని బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రూరల్ రోడ్డు ప్రాజెక్టు పనుల ప్రగతిని వివరించారు. ఉమ్మడి 13 జిల్లాల్లో 250కు పైగా జనాభా కలిగిన ఆవాస ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యాలను కల్పించడంతోపాటు పశ్చిమగోదావరి, శ్రీకాకుళం జిల్లాల్లో దెబ్బతిన్న గ్రామీణ రహదారుల మరమ్మతుల కోసం ఎఐఐబి రుణ సహాయంతో ఎపి రూరల్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును చేపట్టినట్లు సిఎస్ తెలిపారు. సిఎస్‌ను కలిసే ముందు బ్యాంకు ఇంప్లిమెంటేషన్ సపోర్టు బృందం ఐదు రోజులపాటు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించి జిల్లా స్థాయి పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీర్లతో సమావేశమై పనుల ప్రగతిని, నాణ్యతను సమీక్షించింది. సిఎస్‌తో జరిగిన సమావేశంలో పంచాయతీరాజ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి కెవివి సత్యనారాయణ, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపికి లాభం చేకూర్చడానికే ఎంఐఎం థర్డ్ ఫ్రంట్

- సెక్యులర్ శక్తులను ఏకం చేయడమే ప్రత్యామ్నాయం
- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలో మూడో ఫ్రంట్‌ను సిఎం కెసిఆర్‌తో కలిసి ఏర్పాటు చేస్తామని ఎంఐఎం అధినేత, పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసి ప్రకటించడం మతోన్మాద బిజెపికి ఉపయోగపడేలా ఉందని సిపిఎం పేర్కొంది. ఈ చర్య మత ప్రాతిపదిక రాజకీయాలకు మేలు చేసి, దేశ సమైక్యత, సమగ్రతకు నష్టం కల్గిస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలోని రెండు ఫ్రంట్‌లకు సమదూరం పాటిస్తామని బిఆర్‌ఎస్ ప్రకటించడమూ బిజెపికి దోహదపడే చర్యేనని వివరించింది. ఈ రెండు పార్టీలు పరస్పరం సహకరించుకునే ధోరణి, వైఖరులను పార్టీ రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో జరిగిన అనేక శాసనసభల ఎన్నికల్లో పోటీ చేసిన ఎంఐఎం బిజెపి వ్యతిరేక ఓట్లను చీల్చి ఆ పార్టీకి లాభం చేకూర్చిందని గుర్తుచేశారు. ఫలితంగా బీహార్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో సెక్యులర్ ఓట్లు చీలిపోయాయని గుర్తు చేశారు. తాజాగా థర్డ్ ఫ్రంట్ అనే ప్రకటన కూడా అందులో భాగమేనని విమర్శించారు. ప్రతీ ఎన్నికల సందర్భంలోనూ ఎంఐఎం వైఖరి ఇదే విధంగా ఉండటాన్ని గమనించాలని కోరారు.

దేశంలో బిజెపి మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సెక్యులర్ శక్తులు ఒక్కటై ఎన్‌డిఎ కూటమిని ఎదుర్కొంటుంటే, ఎంఐఎం చెప్పే థర్డ్ ఫ్రంట్ వల్ల ఎవరికి లాభం? అని ప్రశ్నించారు. మరోపక్క యూనిఫాం సివిల్ కోడ్, ఎన్‌ఆర్‌సి వంటి చట్టాలను తెచ్చి దేశంలోని మైనార్టీల హక్కులు కాలరాయడానికి బిజెపి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. అలాంటి పార్టీకి మేలు చేసే విధంగా ఎంఐఎం వ్యవహరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అదే సందర్భంలో బిజెపి వ్యవహరిస్తున్న పద్ధతిలోనే ఎంఐఎం వ్యవహారశైలి కూడా మత రాజకీయాలు బలపడే విధంగా ఉండడం దేశానికి హాని కలిగిస్తోందని తెలిపారు. అందువల్ల మైనార్టీలపై జరుగుతున్న దాడులను ప్రోత్సహించే బిజెపికి వత్తాసు పలికే విధంగా ఎంఐఎం వ్యవహరించడం మానుకోవాలని హితవు పలికారు.

29న మహాధర్నాను జయప్రదం చేయండి

- వ్యకాస, కెవిపిఎస్ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాజంలో దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాలపై ఆధిపత్య కులాలు సాగిస్తున్న దమనకాండను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలువరించాలని డిమాండ్ చేస్తూ సామాజిక న్యాయం కోసం ఈ నెల 29న చేపట్టనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస), కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పిలుపునిచ్చాయి. ఈ మేరకు విజయవాడలో జరిగే ఈ మహాధర్నాకు సంబంధించిన పోస్టరును వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, నాయకులు అప్పలస్వామి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, సహాయ కార్యదర్శి జి క్రాంతికుమార్, నాయకులు చింతల శ్రీనివాసులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, మాల్యాద్రి మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను నిలిపేసి దళితులకు, గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దళితుల చేతుల్లో వున్న కొద్దిపాటి భూములను లాక్కునేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో దళితులు చనిపోతే పూడ్చుకునేందుకు శ్మశానాలను కల్పించకపోవడం తగదన్నారు. దళితుల సమస్యలపై చేపట్టనున్న మహాధర్నాకు రాష్ట్రంలోని దళిత, యువజన, ప్రజా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

నేటి నుంచి ఉక్కు రక్షణ బైకు యాత్ర

- విశాఖలో ప్రారంభించనున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం తలపెట్టిన ఉక్కు రక్షణ బైకు యాత్ర బుధవారం ప్రారంభం కానుంది. ఈ యాత్ర ఉత్తరాంధ్ర అంతటా సాగి ఈ నెల 29న ఉక్కు నగరంలో ముగియనుంది. విశాఖపట్నంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న ఉక్కు దీక్షా శిబిరం నుంచి ఈ బైకు యాత్రను బుధవారం ఉదయం 10.30 గంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రారంభించనున్నారు. వామపక్ష పార్టీల నాయకులు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, ప్రముఖులు, కవులు, కళాకారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ యాత్ర తొలిరోజు మద్దిలపాలెం వెళ్లి అనంతరం ఆరిలోవ, మధురవాడ, తగరపువలస మీదుగా రాత్రికి విజయనగరం చేరుకుంటుంది. 21న నెల్లిమర్ల, చీపురుపల్లి, రాజాం, ఎచ్చెర్ల, ఆముదాలవలస, శ్రీకాకుళంలోనూ, 22న శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, పలాస, సోంపేట, మందసలోనూ, 23న ఇచ్ఛాపురం, పాతపట్నం, కొత్తూరు, పాలకొండలోనూ, 24న కురుపాం, పార్వతీపురం, సాలూరు, బొబ్బిలిలోనూ, 25న గజపతినగరం, ఎస్.కోట, అరకువ్యాలీ, పాడేరులోనూ, 26న చింతపల్లి, నర్సీపట్నం, పాయకరావుపేట, నక్కపల్లిలోనూ, 27న యలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ, అనకాపల్లిలోనూ, 28న బుచ్చయ్యపేట, వి.మాడుగుల, చోడవరం, సబ్బవరం, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోనూ, 29న ఉక్కు మృతవీరుల స్తూపం, అగనంపూడి, వడ్లపూడి, స్టీల్‌ప్లాంట్ ఏరియాలోనూ సాగనుంది. చివరి రోజు సాయంత్రం 4 గంటలకు ఉక్కు నగరంలోని త్రిష్ణా గ్రౌండ్‌లో ముగింపు సభ జరగనుంది. సిపిఎం జాతీయ నాయకులు, రాష్ట్రంలోని ప్రముఖులు ఈ సభలో మాట్లాడనున్నారు. బైకు యాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం నాయకత్వం వహిస్తారు. ఆరు జిల్లాల్లో పర్యటించే ఈ యాత్ర సుమారు 1200 కిలోమీటర్లు సాగనుంది. కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారంపై అనుసరిస్తోన్న వైఖరిని వాడవాడలా ఈ బైకు యాత్ర ద్వారా నాయకులు తెలియజేయనున్నారు.

అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

పోస్టర్ల ఆవిష్కరణ

ఉక్కు రక్షణ బైకుయాత్రను, సభను జయప్రదం చేయాలంటూ మంగళవారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పలుచోట్ల పోస్టర్లను సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన జరుగుతున్న ఉక్కు దీక్షలు మంగళవారానికి 899వ రోజుకు, కూర్మన్నపాలెం కూడలి వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే దీక్షలు 950వ రోజుకు చేరుకున్నాయి.

అక్టోబర్ 15 నుండి దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుండి 23వ తేదీ వరకూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ తెలిపారు. దుర్గగుడిలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. దసరా ఏర్పాట్లకు సంబంధించి గత ఏడాది ఇంజనీరింగ్ పనులకు రూ.2.5 కోట్లు ఖర్చు చేశామని, ఈ ఏడాది రూ.2.5 కోట్లు అంచనా వేశామని తెలిపారు. లక్షలాదిగా తరలివచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సుమారు 200 మంది ఇతర దేవాలయాల నుంచి సిబ్బందిని తీసుకొచ్చి ఉత్సవాల సేవల్లో వినియోగిస్తామని తెలిపారు. కొండచరియలు జారిపడిన కారణంగా క్యూలైన్లు దుర్గాఘాట్ వైపు మార్చినట్లు చెప్పారు. అక్టోబర్ 20న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. చివరి రోజున సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం జరుగుతుందని తెలిపారు.

మీడియా ధోరణులు ప్రమాదకరం

- ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ

మీడియాలో పెరుగుతున్న ధోరణులపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఇటీవల విజయవాడలో జరిగింది. వృత్తి ప్రమాణాలు, ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడిందని సమావేశం అభిప్రాయపడింది. దీంతోపాటు రాజకీయపక్షాల మాదిరిగా మీడియా చీలిపోయిన పరిస్థితి సమాజంలో మరింతగా వైషమ్యాలు పెరిగేందుకు దోహదపడుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల మీడియాలో పెరుగుతున్న అవాంఛనీయ పరిణామాలు, జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. జర్నలిస్టుల ఆత్మహత్యలు పెరిగాయని, వృత్తి పనులకుతోడు ఇతర భారాల కారణంగా మానసిక ఒత్తిడితో చనిపోయినవారు ఉన్నారని, జర్నలిస్టులపై దాడులు సర్వసాధారణంగా మారాయని తెలిపింది. వృత్తి ప్రమాణాలు పడిపోతున్నాయని, వ్యాపార సంస్కృతి పెరిగిపోయిందని విమర్శించింది. ఈ నేపథ్యంలో మీడియా రంగాన్ని పరిరక్షించుకోవాలని, వృత్తి ప్రమాణాలను నిలబెట్టుకోవాలని నిర్ణయించింది. అందుకు జర్నలిస్టు ఫెడరేషన్ చేసే ప్రయత్నానికి ప్రభుత్వం, ప్రజాస్వామికవాదులు సంపూర్ణ సహకారం అందించాలని కోరింది. ప్రస్తుత పరిస్థితుల్లో మీడియా రంగ స్థితిగతులను అధ్యయనం చేసి ఆ రంగం సజావుగా నిలబడేందుకు ప్రభుత్వం మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆవిర్భవించి 16 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నవంబరు 5న అన్ని జిల్లాల్లో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించాలని శ్రేణులకు పిలుపునిచ్చింది. సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు ఒ.శాంతి, నవీన్‌కుమార్, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నేడు తీర్పు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు వైఎస్ భాస్కర్‌రెడ్డి మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సిబిఐ కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. అనారోగ్య కారణాల రీత్యా 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన గతంలో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు వైఎస్ భాస్కర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై చంచల్‌గూడ జైలు అధికారులు న్యాయస్థానానికి నివేదిక సమర్పించారు. పరిశీలించిన సిబిఐ కోర్టు న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌పై తీర్పును బుధవారానికి వాయిదా వేశారు.

శివశంకర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేత

ఇదే కేసులో మరో నిందితుడు శివశంకర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను సిబిఐ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఎ-5 నిందితుడిగా ఉన్న ఆయన తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ గతంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మూడు వారాల క్రితమే వాదనలు ముగిశాయి. బెయిల్ పిటిషన్‌పై ఆగస్టు 28న ఉత్తర్వులిస్తామని సిబిఐ కోర్టు తెలిపింది. అయితే, బెయిల్‌పై మరిన్ని వాదనలు వినాలని కోరుతూ ఆగస్టు 28న శివశంకర్‌రెడ్డి మరో పిటిషన్ వేశారు. దీనిపై సెప్టెంబరు 4న విచారణ చేపట్టిన న్యాయమూర్తి... బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు మంగళవారం తీర్పు ప్రకటించారు.

చంద్రబాబు అరెస్టు వెనుక మోడీ, కెసిఆర్ కుట్ర

- కాంగ్రెస్ నేత మధు యాష్కి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు వెనక ప్రధాని మోడీ, తెలంగాణ సిఎం కెసిఆర్ కుట్ర ఉందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. ఎన్‌డిఎ ఫోరంలో ఉన్నప్పుడు చంద్రబాబు-మోడీకి పొసగలేదని గుర్తుచేశారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ, అరెస్టు సమయంలో పోలీసులు చట్టంప్రకారమే నడుచుకోవాలని, ఎపిలో రాజకీయ ప్రేరేపితం ఎక్కువగా ఉందన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరిని సీనియర్ నేత జైరాం రమేష్ ఇప్పటికే తెలియజేశారని చెప్పారు. గత ఎన్నికల్లో వైసిపి విజయానికి కెసిఆర్ వందల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. కెసిఆర్, మోడీ కుట్రలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేసిందనే స్పష్టమైన సమాచారం ఉందన్నారు.

అసెంబ్లీ నిర్వహణపై సర్కారు విస్తృత కసరత్తు

- నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి సమావేశాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సమావేశాలను సజావుగా నిర్వహించేందుకు గానూ అన్ని శాఖలకూ నోడల్ అధికారులను నియమించింది. సభలో చర్చల సందర్భంగా సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేసేందుకు, ఆ సమాధానాలను సభ్యులకు వివరించే మంత్రులకు అవసరమైన అదనపు వివరాలు సిద్ధం చేసేందుకు నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఇదే సమయంలో అధికారులు అందుబాటులో ఉండేందుకు గానూ వారిని గ్రూపులుగా విభజిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఒకరోజు ఒక గ్రూపు మండలిలో అందుబాటులో ఉంటే, రెండో గ్రూపు శాసనసభలో అందుబాటులో ఉంటుంది. ఆ తరువాత మళ్లీ మార్పులు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈ గ్రూపుల్లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు కూడా ఉంటారు.

సమావేశాల నిర్వహణపై బుధవారం కీలక సమావేశాన్ని కూడా నిర్వహించనున్నారు. శాసనసభ స్పీకరు, శాసనమండలి ఛైర్మన్ నేతృత్వంలో ఈ భేటీ మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించాలని నిర్ణయించారు. శాసనసభ సచివాలయం నుంచి వచ్చిన సూచనల మేరకు అన్ని శాఖల ఉన్నతాధికారులకు సాధారణ పరిపాలనశాఖ సర్క్యులర్ జారీ చేసింది. ఇప్పటికే శాసనసభ చుట్టూ భద్రతా ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం పూర్తిచేసింది.

పారదర్శకంగా నంది అవార్డుల ఎంపిక

- ఎఫ్‌డిసి ఛైర్మన్ పోసాని కృష్ణ మరళి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎలాంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా నాటక నంది అవార్డులకు ఎంపిక చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ టెలివిజన్, థియేటర్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి అన్నారు. మంగళవారం ఆర్‌టిసి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంది నాటక అవార్డులకు అన్ని కేటగిరిలకు కలిసి 115 ఎంట్రీలు వచ్చాయన్నారు. వీటిని తిలకించేందుకు మూడు గ్రూపుల చొప్పున న్యాయ నిర్ణేతలను నియమించామన్నారు. వీరు ఈ నెల 7 నుంచి 18 వరకు తిలకించి ఒక్క లిస్టును తయారుచేశారన్నారు. ఈ పోటీల్లో గెలిపొందిన పద్య నాటకానికి రూ.50 వేలు, సాంఘిక నాటకానికి రూ.40 వేలు, సాంఘిక నాటికకు రూ.25 వేలు, బాలల నాటికకు రూ.25 వేలు, కాలేజీ, విశ్వవిద్యాలయాల నాటికకు రూ.25 వేలు చొప్పున పారితోషికంతో నవంబరులో నంది అవార్డులను ప్రదానం చేస్తామన్నారు.

మాజీ ఎమ్మెల్యే కాకర నూకరాజు మృతి

ప్రజాశక్తి - ఎస్.రాయవరం (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజ కవర్గం మాజీ ఎమ్మెల్యే, కళాకారుడు కాకర నూకరాజు అనారోగ్యంతో మృతి చెందారు. విశాఖలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 1985, 1989, 1994లో ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. తదుపరి జరిగిన పరిణామాల నేపథ్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ పౌరాణిక నాటకాలలో కృష్ణుడు, రాముడు పాత్రలు వేసి అలరించారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు హయాంలో అసెంబ్లీలో కళారూపాలతో అలరించి ఆయన అభినందనలు పొందారు. నూకరాజు భౌతికకాయం వద్ద పలువురు నివాళు లర్పించారు. సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మాజీ ఎంపిపి వినోద్‌రాజు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

2029 నుండి 'మహిళా రిజర్వేషన్లు'?

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించనున్నట్లు ప్రతిపాదించారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత రొటేషన్ ప్రకియలో రిజర్వుడ్ సీట్లను నిర్ణయిస్తారు. నియోజకవర్గాల పునర్విభజనకు జన గణన తప్పనిసరి. అయితే 2021లో జరగాల్సిన జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడింది. ఇది 2027లో జరుగుతుందని భావిస్తున్నారు. ఆ తరువాతే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన ఏడాదిలో పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని పరిశీలకుల అభిప్రాయం. దీనిని పరిగణలోకి తీసుకుని 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలులోకి వస్తాయని భావిస్తున్నారు. 2002లో ఆర్టికల్ 82కు చేసిన సవరణ ప్రకారం 2026 తరువాత జరిగే మొదటి జనగణన తరువాతే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టాల్సిఉంది. ఈ ప్రక్రియను మరింత త్వరగా పూర్తిచేయాలంటే ఆర్టికల్ 82ను మరోసారి సవరించాల్సిఉంటుంది. అయితే, పునర్విభజన ప్రక్రియను త్వరగా చేపట్టడాన్ని కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో రూపొందించిన మహిళా బిల్లులో ఆంగ్లో ఇండియన్లకు కూడా కొన్ని సీట్లను కేటాయించగా, తాజా బిల్లులో వాటిని తొలగించారు.

ఏకగ్రీవంగా ఆమోదం తెలపండి : ప్రధాని

బిల్లు ప్రవేశపెట్టడానికి ముందు ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. 'ఎంతో ముఖ్యమైన బిల్లును తీసుకువస్తున్నాం. మహిళల నేతృత్వంలో అభివృద్ధి జరగడమే లక్ష్యం. ఇది మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది.' అని అన్నారు.

అబద్ధాలను నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

సాటి ఎవరూ లేరని పేర్కొన్నారు. ఇంట్లో మంచి జరిగి ఉంటే మళ్లీ ఆశీర్వదించి తోడుగా నిలవాలని కోరారు. ఈ సభలో ముఖ్యమంత్రికి నాగలిని వైసిపి నాయకులు బహూకరించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు రూ.300 కోట్ల కుంభకోణం చేస్తే చట్టం తనపని తాను చేసుకుంటూపోతోందన్నారు. టిడిపి శ్రేణులు నిరాహార దీక్ష చేస్తుండడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రతిపక్షం తప్పులను రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తామన్నారు. ఈ సభలో డిప్యూటీ సిఎం, నంద్యాల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అంజాద్ బాషా, మంత్రులు అంబటి రాంబాబు, గుమ్మనూరు జయరాం, ఎంపిలు పోచా బ్రహ్మానందరెడ్డి, సంజీవ్ కుమార్, కర్నూలు, నంద్యాల జిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి.సృజన, డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం నిరసన

డోన్ నియోజకవర్గంలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం నాయకులు ముఖ్యమంత్రి సభలో నిరసన తెలిపారు. ఈ మేరకు ఒక్కసారిగా ఎర్ర జెండాలను ప్రదర్శించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత వారిని విడుదల చేశారు.

45 రోజుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇప్పించండి

- సజ్జలకు అమరావతి జెఎసి వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులకు సంబంధించి 45 రోజుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంటు ఇప్పించాలని ఎపి జెఎసి అమరావతి కోరింది. అమరావతి జెఎసి మహిళా విభాగ కమిటీ ఎన్నికైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళవారం రాష్ట్ర మహిళా కమిటీ ఛైర్మన్ పొన్నూరు విజయలక్ష్మితో కలిసి అమరావతి జెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు కలిశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వ పద్ధతిలో చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలన్నారు. ప్రతి కార్యాలయంలో మహిళా ఉద్యోగులు తమ సమస్యలను ఫిర్యాదు చేసేందుకు ఇంటర్నల్ కంప్లైంట్ సెల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎపిఎస్ ఆర్‌టిసిలో ఎంప్లాయీస్ యూనియన్‌కు గుర్తింపు సంఘం హోదా ఇవ్వడం పట్ల వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సజ్జలను కలిసిన వారిలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి నర్సయ్య, నాయకులు పి సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

950 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - సీలేరు)

రహస్యంగా ఓ వాహనంలో తరలిస్తున్న 950 కిలోల గంజాయిని ఒడిశా పోలీసులు ఆదివారం అర్ధరాత్రి పట్టుకున్నారు. చిత్రకొండ పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రా - ఒడిశా సరిహద్దు ప్రాంతమైన చిత్రకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా అవుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఇరు రాష్ట్రాల సరిహద్దులో పోలీసులు పెట్రోలింగ్ పెంచారు. వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఓ బొలెరో వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించగా దానిలో ఉన్నవారు అతివేగంతో వెళ్లిపోయారు. పోలీసులు వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. నిందితులు వాహనాన్ని వదిలి పరారయ్యారు. చిత్రకొండ పోలీసులు వ్యాన్‌ను, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE RANGA REDDY DIST. AT :: L.B.NAGAR.
O.S.No. 682 OF 2022.

Between:
Chegu Buchilingam. ...Plaintiff.
AND
Chegu Shivalingappa & another. ...Defendants.

To, Defendants 61, 86 to 95, 97, 99 to 106, 108, 110 to 113, 117, 123, 126 to 128
61. Nandiraju Lakshmi Gopala Krishna S/o Satya Narayana Murthy, age 39 years, Gee: Defence Service, R/o H.No.2-98, Jampani Village, Tenali West Sub-Division, Guntur District. **86.** Govindu Venkata Rama Krishna Sarma S/o Late Govindu Venkatappa Rao, age 75 years, Occ: Pvt. Employee, R/o D.No.15-14/1, Mettakivalasa, Amadala Valasa Town & Post, Srikakulam District - 532185. **87.** Jonnalagadd Janaki Rama Sarma Sio Anjaneyulu, age 62 years, Occ: Retd. Lecturer, R/o H.No.8-42/3, Lawyerpet, Extension 6- Line, Rajiv Gandhi Statue Back side, Mangamoor Road, Ongole, Lawyerpet (0), Prakasham District - 523 002. **88.** Divakaruni Puma Chandra Shekhar D/o D.Venkateswara Sarma, age 33 years, Occ: Software Engineer, R/o D.NoAl-13-5, Palaparthivari Street, Krishna Lanka, Vijayawada - 520013. **89.** Smt.Divakaruni Naga Sri Devi D/o D.Venkateswara Sarma, age 31 years, Occ: Home Maker, R/o D.NoAl-13-5, Palaparthivari Street, Krishna Lanka, Vijayawada - 520 013. **90.** Garimella Bapeswara Sarma S/o Prabhakara Ramesam, age 53 years, Occ: Cultivation, R/o H.No.1-176, Ravulamma Veedi, Gangalakurru, Ambajipet Mandal, East Godavari District. **91.** Smt.Vaddadi Lakshmi Subhadra W/o P.Rama Krishna, age 67 years, Occ: Hindi Teacher, R/o Plot No.10, C.T.O. Colony, 54- 20/2-A8 Patamata, Vijayawada-520028. **92.** Smt.Garimella Venkata Lalitha Nageswari W/o G.V.A.Sarma, age 38 years, Occ: Housewife, R/o H.No.24-11-12, Maharanipet, Vijayanagaram. **93.** Smt.Jonnavittula Hemalatha W/o J.Siva Prasad, age 40 years, Occ: House Maker, R/o D.NoA1-1/13-45, Nehru Nagar, Post Office Road, Krishna Lanka, Vijayawada - 520 013, Krishna District. **94.** Annamraju Venkata Siva Prasad Rao Sio A.Venkateswara Rao, age 50 years, Occ: Railway Employee, R/o D.No.5-78-31, 6/3, Pandaripuram, Guntur - A.P. **95.** Smt.Buddharaju Sarada W/o A.S.R. Sekhar, age 40 years, Occ: Vysya Bank Employee, R/o 302 MTS Tower Opp: Yenamalakduu Small Bridge, NSM Public School Road, Patamata, Vijayawada 520 007. **97.** Smt.Divakaruni Vijaya Kumari W/o D.Venkateswara Sarma, age 53 years, Occ: House Maker, R/o D.NoAl-13-5, Palaparthivari Street, Krishna Lanka, Vijayawada - 520 013 Krishna District. **99.** Chemudupati Venkatesam S/o Chalapathi Sastry, age 61 years, Occ: Retd. as Area Sales Manager, R/o H.No.23-33-11 D. Flat No.F1, Vaishnavi Towers, Gutlurivari Street, Near Maruthi Vyayamasala, Satyanaryanapuram, Vijayawada - 520 011. **100.** Divakarla Subadra W/o Sundara Ramaiah, age 53 years, Occ: Housewife, R/o A/5, Pince Apartments, Tatichetla Palem, Visakapatnam. **101.** Garimella Bhanumathi W/o G.V.V.S.S.N.K.Sastry, age 42 years, R/o A/5, Prince Apartments, Tatichetla Palem, Visakapatnam. **102.** Garimella Veera Venkata Ramana Murthy S/o Mohan Rao, age 50 years, Occ: Govt. Employee, R/o H.NoA3-141-3, Ajit Singh Nagar, Vijayawada - 520 015. **I03.** Smt.Hothur Sudha Madhuri W/o H.RSandeep, age 25 years, Occ: Housewife & Private Employee, Cl o T.Srinathachary, 202 Sri Sainikethn Apartments, Aravinda Nagar, Ananthapur - A.P. **104.** Sapara Pavan Kumar S/o S.T.Narayana Rao, age 28 years, Occ: Senior Engineer, R/o H.No.9-196, Yeleswarm, Near Satyasai Mandir, East Godavari District. **105.** Smt.T.H.Bhramaramba W/o J.Prabhanjan Kumar, age 58 years, Occ: Housewife, R/o H.No.12-3-1, Near Fort, Hindpur Ananthapur - 515 201. **I06.** J.Sudha Prathyusha D/o J.Prabhanjan Kumar, age 58 years, Occ: Soft Ware Engineer, R/o H.No.12-3-1, Near Fort, Hindpur Ananthapur - 515 20l. **108.** Smt.Thotapalli Saraswathi W/o T.Srinathachar, age 51 years, Occ: House wife & Agriculture, R/o H.No.11-1-171, Aravind Nagar, Ananthapur - A.P. **110.** Mallathe Tirupati Venkata Ramaniah S/o Mallathe Venkata Sastry, age 71 years, Occ: Retd. Govt. Officer, R/o H.No.3-33, College Road, Amaravathi, Amaravathi Mandal, Guntur District - 522020. **111.** Kasuba Srikanth Pavan Kumar S/o K.S.R Prasad, age 33 years, Occ: Software Engineer R/o H.No. 16-23-10.A, Sivalayam street, Old Guntur, Guntur. **112.** Nandiraju Lakshmi Gopala krishna S/o Satya Narayana Murthy, age 39 years, Occ: Defence Service R/o H.No. 2-98, Jampani Village, Tenali West Sub-Division, Guntur District. **113.** Sri Saphar Srinivasa Rao S/o Saphar Subba Rao, age 60 years, Occ: Retd. H.M. Rio H.No.7-9-19 F.F. - B.2 Sambamurty Street, Ramaraopeta, Kakinada, East Godavari District –533004. **117.** Surapa Raju Subba Ramaiah S/o Rama Murthy, age 46 years, Occ: Govt. Employee, R/o H.No.22-2-21, LS. Rao Nagar Road, Sai Nagar, Kovur Road, Kandukur, Prakasham District - A.P. **123.** Thulagapu Venkata Praveen Kumar S/o T.Rambabu, age 31 years, Occ: Employee, R/o 2nd Floor, Flat No.1, Door No.31- 60-10-8/8, Ganesh Nivas, Phase-6, Vuda, Kurmannapalem, Visakhapatnam - 46. **126.** Pulipaka Kalyana Chakravarthy S/o P. Bala Subrahmanyam, age 32 years, Oc: Soft ware engine R/o H.No.35-4-81, Seetha Rampuram, Hill Colony, Ongole, Prakasham District - A.P. **127.** Smt.Kandikonda Ramasudha W 10 K. Satya Aruna Kumar, age 35 years, Occ: House wife R/o H.No. 16-1-11, Mattam Street, Opp. Vivek Nursing Home, Palakol, West Godavari District. **128.** Agnihotram Venkata Narayana Charyulu S/o A.Narasimha Charyulu, age 62 years, Occ: Retd. Teacher, R/o H.No.27-16- 4, Chemutirivari Street, 19th Ward, Hanumantharao Peta, Tanuku, West Godavari - 534 211.

Take notice that the above O.S. No. 682 of 2022 filed for partition and separate possession of the 1/5th share of the plaintiff out of the suit schedule properties situated at Chegur village, Nandigama Mandal (old Kothur Mandal) Ranga Reddy Dist. (old Mahboob Nagar Dist.) on the file of the IV Addl. Dist. Judge, Ranga Reddy Dist. at L.B. Nagar, the above suit is posted on 13-10-2023, for your appearance in person or through advocate, failing which the case will be decided in your absence.

BY ORDER OF THE COURT
MOHD. MAZHAR ALI,
Advocate.
H.No.12-2-800/50, Dilshad Nagar Colony, Colony, Rethi Bowli, Hyd-28. Ph: 9246375870.
Counsel for Plaintiff.

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న జగన్మోహన్‌రెడ్డి

టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న సిఎం జగన్

టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ

ప్రజాశక్తి -తిరుమల

వడమాలపేట మండలం పాదిరేడు గ్రామ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం 300 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించడం టిటిడి చరిత్రలో ఒక మహత్తర ఘట్టమని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. తిరుపతిలో టిటిడి ఉద్యోగులకు సోమవారం ఆయన ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మొత్తం 6,700 మంది టిటిడి ఉద్యోగులు ఉన్నారని, ప్రస్తుతం రూ.313 కోట్ల వ్యయంతో 3,518 మందికి ఇంటిస్థల పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మిగిలిన ఉద్యోగులకూ రూ.280 కోట్ల వ్యయంతో 30 నుండి 45 రోజుల వ్యవధిలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాలు మంజూరయ్యాయని, తిరిగి వారి కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఇళ్లస్థలాలు మంజూరయ్యాయని తెలిపారు. తండ్రీ కొడుకుల హయాంలో టిటిడి బోర్డు ఛైర్మన్‌గా తాను పని చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. టిటిడి ఉద్యోగుల దశాబ్దాల కలను సాకారం చేసినందుకు సిఎంకు కతజ్ఞతలు తెలిపారు.

లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన సిఎం జగన్

బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు చిన్నశేష వాహనంపై మలయప్ప

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారిని ఐదు తలల చిన్నశేష వాహనంపై ద్వారక కృష్ణుడి అలంకారంలో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగాకోలాటాలు, మంగళ వాయిద్యాలు, కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది.

శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు సిఎం గజన్ ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. రాత్రి తిరుమలలోనే బస చేశారు. మంగళవారం మరోసారి శ్రీవారిని సిఎం జగన్ సందర్శించారు. ముందుగా ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు మంగళవాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు ఇష్తికాఫల్ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు సోమవారం చేరుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు వెళ్లారు. టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, కార్యనిర్వహణాధికారి ఎవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీవారిని సందర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, జెఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్వో నరసింహకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - వేంపల్లె (కడప జిల్లా)

గంగారామ్

ఆర్‌జియుకెటి పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో విద్యార్థి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా లింగాల మండలంలోని తేర్నంపల్లెకు చెందిన గంగాధర్, నారాయణమ్మ దంపతుల పెద్ద కుమారుడు గంగారామ్ (20) సివిల్ విభాగంలో (ఇ-3) గంగారామ్ మూడవ సంవత్సరం చదువుతున్నారు. గంగారామ్ ఒక్కడే గదికి గడియ వేసుకుని ఉండడంతో తోటి విద్యార్థులు తలుపులు కొట్టినా, పిలిచినా స్పందన రాకపోవడంతో అధికారులకు సమాచారం అందించారు. డైరెక్టర్ సంధ్యారాణి, ఒఎస్‌డి గంగిరెడ్డి, సిబ్బంది వచ్చి గది తలుపులను పగుల కొట్టించి లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకొని గంగారామ్ మృతిచెంది ఉన్నాడు. విద్యార్థి తల్లిదండ్రులకు వారు ఈ విషయం తెలియజేశారు. గంగరామ్ మృతదేహాన్ని వేంపల్లె ఆస్పత్రికి తరలించారు. సిఐ గోవింద్‌రెడ్డి ఈ ఘటనపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

ఈవ్‌టీజింగ్ వద్దన్నందుకు కత్తిపోట్లు

- నిందితుల్లో ఒకరు రౌడీషీటర్

ప్రజాశక్తి-శింగరాయకొండ(ప్రకాశం జిల్లా)

తన కుమార్తెను ఈవ్‌టీజింగ్ చేయవద్దన్నందుకు వ్యక్తిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన ప్రకాశం జిల్లా శింగరాయకొండలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బైరాగి మాన్యంకు చెందిన ఓ మహిళను బొజ్జా మహేష్ (రౌడీ షీటర్), చదలవాడ సదానందం అనే ఇద్దరు వ్యక్తులు గత రెండు నెలలుగా ఈవ్‌టీజింగ్ చేస్తున్నారు. దీంతో ఆమె తండ్రి ఎస్‌కె.సుభాని వారిని గతంలో మందలించారు. సోమవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మహేష్, సదానందం కలిసి సుభాని ఇంటి వద్దకు వచ్చారు. విజిల్ వేస్తూ సుభాని కుమార్తెను ఈవ్‌టీజింగ్ చేశారు. దీన్ని గమనించిన సుభాని వారి వద్దకు వెళ్లి తన కుమార్తెను ఎందుకు ఈవ్‌టీజింగ్ చేస్తున్నారని ప్రశ్నించారు. దీంతో మహేష్, సదానందం తమ వెంట తెచ్చుకున్న కత్తితో సుభానిపై దాడి చేశారు. అనంతరం వారు అక్కడి నుంచి పారిపోయారు. తీవ్రంగా గాయపడిన సుబానీని స్థానికులు 108 వాహనంలో కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. సుభాని శరీరంపై ఆరు కత్తిపోట్లు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శింగరాయకొండ సిఐ రంగనాథ్, ఎస్ఐ శ్రీరామ్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విశాఖపట్నంలోని పెందుర్తిలో టిడిపి నేతల అర్ధనగ్న ప్రదర్శన

చంద్రబాబుకు మద్దతుగా ఆందోళనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి ఆందోళనలు కొనసాగు తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణులు మంగళవారం నిరసన కార్య క్రమాలు చేపట్టారు. పలుచోట్ల ఆ పార్టీ నేతలు చేపట్టిన పాదయాత్రలను పోలీసులు అడ్డుకున్నారు. పలువురిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఆందోళనలకు సిపిఐ, జనసేన నాయకులు మద్దతు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల కూడలి నుంచి అరసవల్లి వరకు చేపట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి శ్రీకాకుళం నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్‌తో పాటు పలువురిని అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పాదయాత్రకు హాజరు కాకుండా టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిని గృహ నిర్బంధం చేశారు. విశాఖపట్నంలోని పెందుర్తిలో అర్ధనగ్న ప్రదర్శన చేశారు. గోపాలపట్నంలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యాన నిరసన తెలిపారు. సింహాచలంలో సింహాద్రి అప్పన్న కొండపై పూజలు చేసేందుకు వెళ్తున్న టిడిపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి సహా పది మంది ఉన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావును అనకాపల్లిలో అరెస్టు చేశారు. నెల్లూరులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రతో కలిసి మాజీ మంత్రి పి.నారాయణ ఆందోళన చేశారు. కాకినాడలోని పెద్దాపురంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు రంగనాగ్ ఆధ్వర్యంలో అన్నవరం సత్యదేవుని దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కాకినాడ సిటీలో మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో తెలుగు యువత మహిళలు నిరసన దీక్షలు చేపట్టారు. తిరుపతి, కర్నూలు, అనంతపురం, కడప, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దీక్షలు కొనసాగాయి.

ఎల్‌ఐసి ఏజెంట్లకు గ్రాట్యుటీ పెంపు

- ఉద్యోగుల 30% కుటుంబ పెన్షన్
- ఆర్థిక శాఖ నిర్ణయం

న్యూఢిల్లీ : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ (ఎల్‌ఐసి)లో పని చేస్తున్న ఏజెంట్లకు ప్రస్తుతం అందిస్తున్న గ్రాట్యుటీ మొత్తాన్ని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అదే విధంగా ఎల్‌ఐసి ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం కోసం అందరికీ ఒకే తరహాలో 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. దీంతో 13 లక్షల మంది ఏజెంట్లకు, లక్ష మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుందని ఆర్థిక శాఖ పేర్కొంది. తిరిగి అపాయింట్ అయిన ఏజెంట్లకూ రెన్యువల్ కమీషన్ పొందేందుకు అర్హత కల్పిస్తున్నట్లు వెల్లడించింది. ఏజెంట్లకు టర్మ్ ఇన్స్యూరెన్స్ కవరేజీని ప్రస్తుతమున్న రూ.3,000-10వేల మొత్తాన్ని ఇకపై రూ.25000-రూ.1.50 లక్షలకు పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. దీంతో అకాల మరణం పొందిన ఏజెంట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంది. ఎల్‌ఐసి ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి రూ.1831.09 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది. 1956లో రూ.5 కోట్ల మూలధనంతో సంస్థ ప్రస్థానాన్ని ప్రారంభించింది. 2023 మార్చి ముగింపు నాటికి రూ.45,50,571.73 కోట్ల ఆస్తులకు చేరింది. గడిచిన రెండు దశాబ్దాల్లో అనేక ప్రయివేటు రంగ బీమా సంస్థలు వచ్చినప్పటికీ.. ఇప్పటికీ ఎల్‌ఐసినే మార్కెట్ లీడర్‌గా ఉంది.

టిడిపి నేతల అరెస్టులకు సిపిఎం ఖండన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు విజయవాడలోని వినాయకుడి గుడి నుంచి కనకదుర్గ గుడి వద్దకు ప్రదర్శన చేయకుండా పోలీసులు అడ్డుకోవడం, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో గృహ నిర్బంధించి అరెస్టులు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాలినడకన వెళ్లి నిరసన తెలిపే హక్కును కూడా నిరాకరించడం, అరెస్టులు చేయడం పౌరహక్కులను ఉల్లంఘించడమేనన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలియజేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దాన్ని అణచివేయడం అప్రజాస్వామికం అని అన్నారు. ఈ తరహా నిరంకుశ పద్ధతులకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలకాలన్నారు.

చంద్రబాబు భద్రత ప్రభుత్వానిదే : బొత్స

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు భద్రత ప్రభుత్వం, జైలు అధికార యంత్రాంగం చూసుకుంటాయని, నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత మాత్రం ఆయనదేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పార్లమెంట్‌లో ఆమోదించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. విజయనగరం పైడితల్లమ్మవారి ఉత్సవాల నిర్వహణపై కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకర్లతో బొత్స మాట్లాడుతూ చంద్రబాబు భద్రత విషయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చున్నారు. తమ ప్రభుత్వం తప్పు చేసినట్లనిపిస్తే కేంద్రానికి మాత్రమే కాదు, ఐక్యరాజ్యసమితికైనా ఫిర్యాదు చేసుకోవచ్చని చెప్పారు. చంద్రబాబు అరెస్టు రాత్రికి రాత్రే జరగలేదని, ఆయనపై వచ్చిన ఆరోపణలపై అనేక సంస్థల దర్యాప్తు తరువాత అవినీతి జరిగినట్టు తేలడంతో అరెస్టు చేశారని తెలిపారు. సీమెన్ సంస్థ ఇస్తామన్న తొంబై శాతం మొత్తంలో ఎంత శాతం ఇచ్చిందో... ఆ నిధులను ఎక్కడ ఏ విధంగా ఖర్చుచేశారో అన్న విషయాలు చెప్పకుండా ఇతర విషయాలన్నీ చంద్రబాబు మాట్లాడుతున్నారని విమర్శించారు. గతంలో వోక్స్ వ్యాగన్ కేసులోనూ ఇలాగే జరిగిందని గుర్తుచేశారు. వోక్స్‌వ్యాగన్ కేసులో సిబిఐ దర్యాప్తు చేసి చివరికి డబ్బులు ఎక్కడికి వెళ్లాయో విచారించారని తెలిపారు. విచారణ తరువాత తమ ప్రమేయం లేదని తేలడంతో సంబంధిత సంస్థ నుంచి ప్రభుత్వం నిధులు మొత్తం రికవరీ చేసిందన్నారు. అందరికీ సమాన హక్కులే ఉంటాయని, ఆరోపణలు వచ్చినప్పుడు దబాయించకుండా చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.

ADITYA BIRLA CAPITAL PROTECTING INVESTING FINANCE ADVISING
Aditya Birla Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్ 362266
బ్రాంచ్ ఆఫీస్: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.40.-2-5ఎ, సి.వి.ఆర్.ఛాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ పక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010
1.ఎబిహెచ్ఎఫ్ఎల్: అధీకృత అధికారి శ్రీ రవి కుమార్ యాదవ్ సంప్రదించు నెం-7899965229, శ్రీ. దినేష్ ఆర్, సంప్రదించు నెం.-9940544482, మరియు చిరాగ్ లోఖండే సంప్రదించు నెం.- 9773758208
2. ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ (ఎఎస్‌పి): మెసర్స్ గ్లోబ్ టెక్ ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్-శ్రీ.సమీర్ చక్రవర్తి.

స్థిరాస్తి అమ్మకానికి అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డు క్రెడిటార్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన ఆస్తులను **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/** సెక్యూర్డు క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకున్నారు, రుణగ్రహీతల పేరు: **మట్ట రాఘవేంద్రరావు మరియు సాయి దుర్గ పాలీమర్స్ మరియు మట్ట సక్కుభాయి మరియు మట్ట స్వర్ణలత** నుండి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డు క్రెడిటార్‌కు బకాయిలు **రూ.32,75,343.69/-(రూపాయలు ముప్పైరెండు లక్షల డెబ్బైఐదువేల మూడువందల నలబైమూడు & అరవైతొమ్మిది పైసలు మాత్రమే)** మరియు రియలైజేషన్ తేది వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలను రికవరీ కొరకు "ఎక్కడ ఎలాఉన్నది" మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన **09-10-2023**న విక్రయించబడును.
రిజర్వు ధర **రూ.29,89,527.35/-**(రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల ఎనబైతొమ్మిది వేల ఐదువందల ఇరవైఏడు& ముప్పైఐదుపైసలు మాత్రమే) మరియు ధరావత్తు (ఈఎండి) **రూ.2,98,952.73/-**(రూపాయలు రెండులక్షల తొంబై ఎనిమిదివేల తొమ్మిది వందల యాభై రెండు & డెబ్బైమూడు పైసలు మాత్రమే). ధరావత్తు డిపాజిట్‌కు చివరి తేది: **06.10.2023**. సదరు ఆస్తిని తనిఖీచేయు నిర్ణయించిన తేది: **05.10.2023**న **ఉ.11.00గం.ల నుండి సా.04.00గం.ల** మధ్య

స్థిరాస్తి యొక్క వివరణ

క్రిష్ణ జిల్లా, ఉప జిల్లా పెడన మున్సిపల్ ఏరియా, రెవెన్యూ గ్రామం పెడన, ఆర్.ఎస్.నెం.612/1, ఇంటి సైట్ యొక్క 519చ.గ.ల విస్తీర్ణం మరియు ఉమ్మడి దారిహక్కులతో డోర్ నెం.3-58-9 కగిలిన ఆర్‌సిసి ఇంటి వద్దగల ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: మట్ట రాధక్రిష్ణ మూర్తి ఆస్తి, పడమర: నిమ్మగడ్డ మస్తాన్ రావు ఆస్తి, ఉత్తరం: మట్ట రాఘవేంద్రరావు ఆస్తి, దక్షిణం: మట్ట నాగన్న ఇల్లు & సైటు. అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనలు, దయచేసి ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డు క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://homefinance.adityabirlacapital.com/properties-for-auction-under-sarfaesi-act or https://BestAuctionDeal.com** లో ఇచ్చిన లింకును పరిశీలించండి.

ప్రదేశం: విజయవాడ
తేది: 20-09-2023
అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఘనంగా బిఒఎం వార్షికోత్సవం

విజయవాడ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) 89వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను విజయవాడ జోనల్ ఆఫీసులో నిర్వహించారు. ఇటీవల ఈ వేడుకను జోనల్ మేనేజర్ జిఎస్‌డి ప్రసాద్, డిప్యూటీ జోనల్ మేనేజర్ రజిని కుమార్ లాంచనంగా ప్రారంభించారని బిఒఎం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా మిత్రా హాస్పిటల్స్, న్యూసిటీ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి మెడికల్ చెకప్, రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తమ బ్యాంక్ సిబ్బంది రక్తదానం చేశారు. వివిధ శాఖలకు చెందిన ఖాతాదారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఖాతాదారులే తమ బ్యాంక్‌ను ఉన్నత స్థానంలో నిలిపుతున్నారని జిఎస్‌డి ప్రసాద్ అన్నారు. మరింత మెరుగైన సేవలను అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ ఆఫీసు స్టాఫ్, నగరంలోని పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

Air Receiver Replacement
To whom so ever it may concern

Urgent / Important
Notice is hereby given to customers of **Chicago Pneumatic Compressors,** that air receiver of tank mounted air compressor bearing serial numbers mentioned below need to be urgently replaced due to probable safety risk (including material damage and/or serious injury) arising on account of low weld penetration coupled with corrosion due to lack of draining of condensate.
The customers are requested to check the serial numbers stamped on machine data plate & if any of the below listed serial number matches with the serial number of the Air Receiver of their tank mounted air compressor, then the customers are requested to immediately contact the company at below mentioned address. This is our final reminder as we care for your safety and well-being. Kindly ignore if actions are already taken as per instructions.

Kind Attention: Vijay Sharma
Chicago Pneumatic Compressors
Address: S.No.-65/2B, Gat No.-133,134/1,134/2,139,141,145,146, Village-Mahalunge, Taluka-Khed, Chakan, Pune-410501 Maharashtra, India
Email: vijay.sharma@atlascopco.com

List of serial numbers

Serial No.	Location	Zone
PNE935099	MANDAPETA	Central
PNE030112	MANDAPETA	Central
PNE030124	MANDAPETA	Central

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం **22.09.2023, 10.00 AM** వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos : KHAMMAM (KHM) - 2026509, 2013253, 2012022, 2012037, 2012799, 2012711, 2011207, 2011224, 2033145, 2011369, 2014219, 2013220, 1972279, 1977661, 1996284, 2013279, 2015089, 2033113, 2033124, 2033133, 2001053, 2020514, 2010798, 2020166.

For more details, please contact : **Mr. Praveen Naik - 9346463522**
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

GOOD NEWS TO FARMERS

Agrolife Science Corporation, New Delhi, desires to bring to you the following Crop Specific 100% Water Soluble Mixed Fertilizers as per the order S.O. No. 2900 (E) dated 24-10-2015 issued by Ministry of Agriculture and Farmers Welfare, Government of India, New Delhi. These fertilizers will be Imported and Marketed in Andhra Pradesh and all other states of India.
The names of the fertilizers are – NPK (19-19-19),NPK (13-40-13),NPK (20-12-15), NPK (13-5-32), NPK (6-12-36), NPK (12-12-25), NPK (10-5-35), NPK (7-14-26), NPK (9-7-35), NPK (10-28-16), NPK (11-0-38), NPK (11-0-34-0.7Zn-0.3B) & NPK (11:00:37).
The quality of these fertilizers will be as per the Fertilizer (Control)Order 1985, Notification number S.O 4120(E) Dt 30-12-2017.
Corporate Office Address: Agro Life Science Corporation, 1115, Hemkunt Tower,98 Nehru place New Delhi- 110019.
Regional Office Address: AGRO LIFE SCIENCE CORPORATION, D.NO.68-36-20 GODOWN NO.3D WARD NO.19 OPP TO CHAKALI GUNTA, ETUKURU TOAD, GUNTUR - 522 003

GOOD NEWS TO FARMERS

Krishi Rasayan Exports Pvt Ltd, New Delhi, desires to bring to you the following Crop Specific 100% Water Soluble Mixed Fertilizers as per the order S.O. No. 2900 (E) dated 24-10-2015 issued by Ministry of Agriculture and Farmers Welfare, Government of India, New Delhi. These fertilizers will be Imported and Marketed in Andhra Pradesh and all other states of India.
The names of the fertilizers are – NPK (19-19-19),NPK (13-40-13), NPK (20-12-15), NPK (13-5-32), NPK (6-12-36), NPK (12-12-25), NPK (10-5-35), NPK (7-14-26), NPK (9-7-35), NPK (10-28-16), NPK (11-0-38), NPK (11-0-34-0.7Zn-0.3B) & NPK (11:00:37).
The quality of these fertilizers will be as per the Fertilizer (Control)Order 1985, Notification number S.O 4120(E) Dt 30-12-2017
Corporate Office Address: Krishi Rasayan Exports Pvt Ltd, 1115, Hemkunt Tower, 98 Nehru place, New Delhi- 110019
Regional Office Address: KRISHI RASAYAN EXPORTS PVT LTD D.NO.68-36-20 GODOWN NO.1 WARD NO.19, OPP TO CHAKALI GUNTA, ETUKURU ROAD, GUNTUR - 522 003

భారత జాతీయ రహదారుల ప్రాధికరణ సంస్థ
(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్
టొయోట షోరూం ప్రక్కన, ఎన్‌హెచ్-216A, దివాన్‌చెరువు, రాజమహేంద్రవరం, ఆంధ్ర ప్రదేశ్ - 533102.

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైవే నెం.216లోని దిగువ పట్టికలో పేర్కొనబడిన అధికారిక గెజిట్ ఆఫ్ ఇండియా ప్రచురణను అనుసరించి, కింది యూజర్ ఫీజు ప్లాజాను ఉపయోగించే ప్రయాణికుల నుండి **21.09.2023 (8.00 గంటలు)** నుండి వినియోగదారు రుసుము వసూలు చేయబడుతుందని ప్రజలు / రహదారి వినియోగదారులందరికీ తెలియజేయడమైనది.

క్రమ సంఖ్య	టోల్ ప్లాజా పేరు	సెక్షన్	ఎస్.ఒ. నెంబరు & తేదీ.
1	ఆంధ్ర ప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లాలో సీతారామపురం టోల్ ప్లాజా.	దిండి - దిగమర్రు సెక్షన్ కిమీ 126/510 నుండి NH-214 కి 135/740 వరకు మరియు దిగమర్రు - లోసరి సెక్షన్ కిమీ 0/000 నుండి కిమీ 34/230 వరకు NH-216.	ఎస్.ఒ.నెం. 3106(ఇ) తేది. 11.09.2020

పైన పేర్కొన్న వివరాలను అనుసరించి, **21.09.2023, 8.00 గంటల** నుండి సేకరించడానికి అనుమతించబడిన ఫీజు వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి

వాహన రకము	సింగిల్ ప్రయాణానికి రుసుము (రూ.లలో)	24 గంటల లోపల తిరుగు ప్రయాణానికి రుసుము (రూ.లలో)	నెలలో 50 ఒకవైపు (సింగిల్) ప్రయాణాలకు నెలవారి పాస్ రుసుము (రూ.లలో)	టోల్ ప్లాజా జిల్లాలో నమోదుకాబడిన వాణిజ్య వాహనాలకు సింగిల్ ప్రయాణానికి రుసుము (రూ.లలో)
కారు, జీపు వ్యాన్ లేదా తేలికపాటి మోటర్ వాహనం	40	60	1280	20
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా మినీ బస్	60	95	2065	30
బస్ లేదా ట్రక్ (రెండు యాక్సిల్స్)	130	195	4330	65
మూడు యాక్సిల్స్ వ్యాపార వాహనాలు	140	215	4725	70
భారీ నిర్మాణ యంత్రాలు (HCM) లేదా ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంట్ (EMV) లేదా మల్టీ యాక్సిల్ వెహికల్ (MAV)-(నాలుగు నుండి ఆరు యాక్సిల్)	205	305	6795	100
అతి భారీ వాహనాలు (ఏడు లేదా అంతకంటే ఎక్కువ యాక్సిల్స్)	250	370	8270	125

2023-24 సంవత్సరానికి టోల్ ప్లాజా నుండి 20 కి.మీ దూరంలో నివసించే స్థానిక వాణిజ్యేతర వాహనానికి వర్తించే నెలవారీ పాస్ ధర రూ. 330.00. టోల్ ప్లాజా వద్ద వసూలు చేయబడు రుసుమునకు సంబంధించి నిర్దేశించబడిన నికర రహదారి పొడవు వివరములు దిగువ తెలియచేయడమైనది.

టోల్ ప్లాజా ప్రదేశం	రహదారి, వంతెనలు & బైపాస్ (కి.మీ. లలో) కొరకు ఫీజు చెల్లించవలసి ఉంటుంది
కి.మీ. 12.180, జాతీయ రహదారి-216 లోని ఆంధ్ర ప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లాలో సీతారామపురం గ్రామ సమీపంలో	38.277 + 0.083 + 3.760 = 42.12 కి.మీ.

జాతీయ రహదారి విభాగంలో అనేక సార్లు ప్రయాణించుటకు ఈ క్రింది రుసుములతో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠ సంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక వైపు ప్రయాణమునకు ఒక్కటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై ఒక వైపు ప్రయాణాలకు చెల్లించాల్సిన రుసుములో 2/3 వంతు	యాభై	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

నిబంధనల క్రింద వాటి కేటగిరికి నిర్దేశించిన అనుమతించబడిన బరువుకు మించిన బరువు గల మెకానికల్ వాహనాలకు వాహనాల తదుపరి అధిక కేటగిరికి వర్తింపు రేట్లవంతున రుసుంను చెల్లించాలి మరియు అట్టి మెకానికల్ వాహనాల నుండి అధిక బరువును తొలగించనిచో ఆ రహదారి సెక్షన్‌ని ఉపయోగించుటకు వీలులేదు.

సం/- పరియోజన సంచాలకులు
ఎన్‌హెచ్ఎఐ-పిఐయు, రాజమహేంద్రవరం

సంపాదకీయం

నిపా నియంత్రణ

విపత్తు వచ్చినప్పుడు హడావిడి మాటలతో అనవసర కాలహరణం చేయకుండా-సకాలంలో స్పందించటం, బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించటం ప్రభుత్వాల బాధ్యత. అంతేకాదు; ఆ విపత్తును ఆదిలోనే నియంత్రించి, విస్తరించకుండా చూడడం ప్రధాన కర్తవ్యం. కేరళలో నాలుగోసారి నిపా వైరస్ గురించిన జాడ తెలిసిన వెంటనే అక్కడి వామపక్ష ప్రభుత్వం హుటాహుటిన స్పందించింది. ఆగస్టు ఆఖరివారంలో కోజికోడ్‌లో నిపా వైరస్ కారణంగా ఒక వ్యక్తి మృతి చెందాడన్న వార్త ఆందోళన కలిగించింది. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలూ వెంటనే అప్రమత్తమై వ్యాధి మరింతగా విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాయి. ఆరోగ్య మంత్రి వీణాజార్జ్, ప్రజాపనుల శాఖ మంత్రి అహ్మద్ రియాజ్ వెంటనే ఆ ప్రాంతానికి తరలివెళ్లి, కొన్ని రోజుల పాటు అక్కడే ఉండి ప్రత్యక్షంగా నియంత్రణా చర్యలను పర్యవేక్షించారు. నిపా సోకిన తొలి వ్యక్తి వ్యాధి బయటపడటానికి కొద్దిరోజుల ముందు ఏయే ప్రాంతాల్లో తిరిగాడో అతడి మొబైల్ ఫోను ఆధారంగా అధికారులు రూట్‌మ్యాప్ తయారు చేశారు. తక్షణం ఆ ప్రాంతాలను ఐసోలేట్ చేసి, కాంటాక్టుల జాబితా రూపొందించారు. ఆ లిస్టులోని అందరి నుంచి నమూనాలు సేకరించి, వారికి వైరస్ సోకిందా లేదా అన్నది పరీక్షించారు. అలాగే, ఆ ప్రాంతంలోని వివిధ జంతువుల నుంచీ నమూనాలు సేకరించారు. నిర్ధారణ పరీక్ష ఫలితాలు వెల్లడయ్యేదాకా వారిని ఇతరులతో కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈసారి నిపా వైరస్ కారణంగా ఇద్దరు మృతి చెందగా, నలుగురు చికిత్స పొంది పూర్తిగా కోలుకున్నారు. వైరస్ ఫలితాలను ఇచ్చాయని, నిపా ప్రమాదం ఇప్పటికి తప్పినట్టేనని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది.

నిపా వైరస్ మనుషులకు సోకి మరణాలు సంభవించటాన్ని ప్రపంచంలో మొట్టమొదటిసారిగా మలేషియాలో గుర్తించారు. 1998 - 99 ప్రాంతంలో అక్కడ వ్యాధి బారిన పడ్డ 250 మందిలో 105 మంది మృతి చెందారు. 2001లోనూ, 2012లోనూ బంగ్లాదేశ్‌లోని బహర్‌పూర్ జిల్లాలో నిపా వైరస్ వ్యాపించి, బాధితుల్లో 75 శాతం మంది మరణించారు. 2001లో భారతదేశంలో తొలిసారిగా పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురిలో నిపా వైరస్ సోకటాన్ని గుర్తించారు. అప్పట్లో అక్కడ నిపా విజృంభించి, వైరస్ సోకిన 71 మందిలో 50 మంది మరణించారు. 2007లో అదే రాష్ట్రంలోని నదియాలో 30 మందికి వైరస్ ప్రబలి, ఐదుగురు మరణించారు.

కేరళలో తొలిసారి 2018 మేలో నిపా వైరస్ వెలుగు చూసింది. 17 మంది మరణించారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలోనే వ్యాధిని గుర్తించటానికి, వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవటానికి స్థానిక సంస్థలను, సంబంధిత శాఖలను సమాయత్తం చేసింది. వ్యాధి గుర్తింపు, చికిత్స, నియంత్రణ ... అన్న త్రిముఖ వ్యూహాన్ని పకడ్బందీగా అమలు చేసింది. 2019లో ఈ వైరస్ ఎర్నాకుళం జిల్లాలో వెలుగు చూసినప్పుడు స్థానిక సంస్థల చొరవ, రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తత కారణంగా ఒక్క మరణం కూడా లేకుండానే పరిస్థితి చక్కబడింది. 2021లో మూడోసారి కోజికోడ్‌లో నిపా వైరస్ బయటపడింది. ఒక బాలుడు మృతి చెందాడు. ఈసారి కూడా అదే జిల్లాలో వైరస్ వెలుగు చూసి, రెండు వారాల్లోనే నియంత్రణలోకి వచ్చింది.

ఒక ప్రాణాంతక వైరస్ ప్రబలినప్పుడు దానిని గుర్తించి, తగు చర్యలు చేపట్టే సమయానికే అది మరింత విస్తరించి పోతుంది. కానీ, కేరళలో పరిస్థితి అందుకు భిన్నం. 2018 నాటి నిపా వైరస్ విజృంభణ ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖకు, స్థానిక సంస్థలకు ఒక గొప్ప పాఠం. వ్యాధి జాడ తెలిసిన ఆదిలోనే ఎలా అప్రమత్తం అవ్వాలో, ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో స్థానిక సంస్థలు గొప్ప అనుభవంతో వ్యవహరిస్తాయి. ఆ తరహా స్పందనకు అనుగుణంగా అక్కడి స్థానిక సంస్థలు విధుల చేత, నిధుల చేతా బలోపేతం చేయబడ్డాయి. కోవిడ్ కాలంలో వైరస్ నియంత్రణలోనూ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలూ చూపిన చొరవ ఐక్యరాజ్య సమితి అభినందనలను అందుకొంది. ప్రజా ప్రభుత్వపు దృఢ సంకల్పానికి, ప్రజారోగ్యం పట్ల నిరంతర బాధ్యతకూ కేరళ వామపక్ష పాలన గొప్ప ఉదాహరణ. అక్కడి ప్రజల భాగస్వామ్యం, గ్రామ పంచాయతీల స్వతంత్ర చొరవ అభినందనీయం, అనుసరణీయం.

మహనీయుని మాట

మంచి ఉద్దేశాలు కలవారు ప్రమాణాలు చేస్తారు. మంచి వ్యక్తిత్వం కలవారు మాత్రమే వాటిని నిలబెట్టుకుంటారు.

- ఎ.పి.జె. అబ్దుల్ కలాం,
భారత పూర్వ రాష్ట్రపతి.

జి-20 ఢిల్లీ ప్రకటన, ప్రస్తావించని అంశాలు

ప్రభాత్ పట్నాయక్

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒక తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో జి-20 దేశాల ఢిల్లీ సమావేశం జరిగింది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటు 2022లో 2.7 శాతం ఉన్నది కాస్తా 2023లో 1.3 శాతానికి పడిపోవచ్చునని ఐఎంఎఫ్ అంచనాలు చెప్తున్నాయి. ఐఎంఎఫ్ వేసిన మరొక ప్రత్యామ్నాయ అంచనా ప్రకారం వృద్ధి రేటు 1 శాతం కన్నా తక్కువగానే ఉండవచ్చు. ఇదే కాలంలో కార్మిక ఉత్పాదకతలో పెరుగుదల రేటు ఇంతకన్నా ఎక్కువగానే ఉంటుంది. అందువలన సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగం పెరుగుదల గణనీయంగా ఉండబోతోంది (వృద్ధి రేటు తగ్గడం అంటే ఉత్పత్తిలో వృద్ధిరేటు తగ్గడం. అదే సమయంలో ఉత్పాద కత రేటు అంతకన్నా ఎక్కువగా వృద్ధి చెందితే అంతకు మునుపు అవసర మైనంత మంది కార్మికులు ఇప్పుడు అవసరం ఉండరు. అందువలన నిరుద్యోగం పెరుగుతుంది). యూరోపియన్ యూనియన్ దేశాల లోకి తూర్పు యూరప్ దేశాల నుండి వలసలు భారీగా కొనసాగుతూనే వున్నాయి. అదనంగా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఉక్రెయిన్ నుండి కూడా వలసలు సాగుతున్నాయి. వీటి ఫలితంగా ఇ.యు దేశాలలో నిరుద్యోగం ఇంకా ఎక్కువగా పెరగనుంది.

ఈ నిరుద్యోగం పెరిగేకొద్దీ శరణార్థులకు వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టే ధోరణులు ఇప్పటికే అక్కడ బలపడుతున్న ఫాసిజాన్ని ఇంకా బలపరుస్తాయి. "ఆల్టర్నేటివ్ ఫర్ డేయిష్ ల్యాండ్" (ఎఎఫ్‌డి) అనే నయా నాజీ పార్టీ జర్మనీలో 20 శాతం ఓట్లను సాధించేందుకు చేరువలో ఉంది. అదే జరిగితే అప్పుడు అక్కడ అధికారాన్ని పంచు కోడానికి ఇతర పార్టీలతో ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉంటుంది. అ పరిస్థితి కనీసం అక్కడ రాష్ట్రాల ప్రభుత్వాల ఏర్పాటులో వ్యక్తం అవుతుంది. ఇంతవరకూ ఆ పార్టీని దూరంగా ఉంచిన తక్కిన పార్టీలు కూడా ఇప్పుడు ఎఎఫ్‌డితో ఒప్పందాలకు రాక తప్పదు. ఇక ఫ్రాన్స్‌లో ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కన్నా ఫాసిస్టు నేత లి పెన్ కే ఎక్కువమంది ఓటర్లు మొగ్గు చూపుతున్నట్టు నివేదికలు వస్తున్నాయి. స్పెయిన్ లోనూ అటువంటి పరిస్థితే ఉంది. ఎటొచ్చీ ఇటీవలి ఎన్నికలు స్పష్టమైన తీర్పు ఇవ్వనందున అక్కడ తాత్కాలికంగా ఫాసిస్టు ముప్పు నుండి ఊరట లభించింది. పెరిగే నిరుద్యోగం ఈ దేశాలన్నింట్లోనూ ఫాసిస్టు శక్తుల పెరుగుదలకు ఊతం ఇస్తుంది.

సంపన్న పెట్టుబడిదారీ దేశాలు కనీవినీ ఎరుగని రీతిలో ఎదుర్కొంటున్న సంక్షోభపు ప్రకంపనలు మూడవ ప్రపంచ దేశాలలోనూ ప్రభావాన్ని చూపిస్తాయి. జిడిపి వృద్ధిరేటు తగ్గిపోవడం, నిరుద్యోగం పెరిగిపోవడం, రుణ సంక్షోభం తీవ్రం కావడం. ఫాసిస్టు ధోరణులు బలపడడం తదితర రూపాలలో ఆ ప్రభావం ఉంటుంది. అన్ని రకాల సంక్షేమ పథకాలనూ రద్దు చేస్తానని ప్రకటించిన వ్యక్తి ఇప్పుడు అర్జెంటీనాలో జరగనున్న ఎన్నికల్లో దేశాధ్యక్షుడిగా గెలుపొందే పరిస్థితులు ఉన్నాయి. ఇంతవరకూ ఆ దిశగా అడుగులు వేయని దేశాలలో కూడా అటువైపే అడుగులు పడే ప్రమాదం ఉంది.

ఇటువంటి నేపథ్యంలో జరిగిన జి-20 దేశాల సమావేశంలో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించే చర్యల గురించి చర్చ జరుగుతుంది అని ఎవరైనా ఆశిస్తారు. గతంలో అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయి ఆర్థిక సంక్షోభం తలెత్తినప్పుడు నిర్వహించిన జి-20 సమావేశంలో ఆ విధంగానే చర్చించారు. ఇప్పుడూ అటువంటి చర్చ జరుగుతుందని ఆశించడం సహజం. జి-20 దేశాలకు తాను నాయకత్వం వహించడం వలన మూడో ప్రపంచ దేశాలకు ఎంతో ప్రయోజనకారిగా జి-20 వేదిక ఉంటుందని భారత ప్రభుత్వం చెప్పుకుంటోంది. అందుచేత ఆ మూడో ప్రపంచ దేశాల రుణ సమస్య ఈ సమావేశాలలో చర్చకు వస్తుందని ఎవరైనా భావిస్తారు. నిజానికి కొందరు భారత ప్రభుత్వ అధికార ప్రతినిధులు ఆ అంశం ఎజండాలో ఉంటుందని సూచించారు కూడా.

కాని ఢిల్లీ సమావేశాలలో అటువంటి చర్చ జరగనేలేదు. జి-20 ఢిల్లీ శిఖరాగ్ర సమావేశం ప్రస్తుతం చాలా తీవ్రంగా ఉన్న ఆర్థికాంశాల గురించి ఏమీ ప్రస్తావించ లేదు. భద్రతా సమస్యలకన్నా ఆర్థికాంశాలపైనే జి-20 ఎక్కువగా దృష్టి సారించడం మంచిదని చైనా, రష్యా దేశాల ప్రతినిధులు ముందు నుంచీ చెప్తూనే వున్నారు. ఇంతకు ముందు ఇండోనేషియా లోని బాలి లో జరిగిన జి-20 సమావేశ ప్రకటనలో ఉక్రెయిన్ యుద్ధానికి కారణం రష్యాయేనంటూ బాహాటంగానే విమర్శించారు. ఢిల్లీ ప్రకటనలో ఆ విధంగా రష్యాను నిందించే విధంగా ఏమీలేదు. అక్కడ తక్షణమే శాంతి స్థాపన జరగా లన్న వాంఛను మాత్రం వ్యక్తం చేశారు. ఇదే జి-20 వైరిలో కనిపించిన స్వల్ప మైన మార్పు. ఐతే అటువంటి ప్రకటనల వలన కలిగే ప్రభావం ఏమీ ఉండదు.

ఉక్రెయిన్‌ను అడ్డం పెట్టుకుని రష్యామీద పరోక్ష యుద్ధాన్ని సాగిస్తున్న నాటో కూటమి దేశాలు అక్కడ శాంతిని స్థాపించే దిశగా ఎటువంటి ప్రయత్నాలూ ముందుకు సాగకుండా అడ్డు పడుతూనే వున్నారు. గతంలో ఉక్రెయిన్, రష్యా దేశాల నడుమ మిన్స్క్‌లో కుదిరి ఒప్పందాన్ని చెడగొట్టి నది అమెరికా, బ్రిటన్ దేశాలే. రష్యా సైనిక చర్యలు ప్రారంభించిన అనంతరం శాంతి స్థాపన కోసం మొదలైన సంప్రదింపులను చెడగొట్టినదీ ఆ దేశాలే. ఇప్పుడు కూడా యుద్ధంలో కొనసాగాలని ఉక్రెయిన్‌పై ఒత్తిడి తెస్తున్నది ఆ దేశాలే. నాటో కూటమి ఎంత కాలంపాటు ఈ యుద్ధం కొనసాగాలని కోరుకుంటోందో అంతకాలమూ ఆ యుద్ధం సాగుతూనే వుంటుంది. నాటో సభ్య దేశాలు ఢిల్లీ ప్రకటనలో ఉపయోగించిన పదజాలం తమకు అంత అనుకూలం కాకపోయినా, దానితో ఏకీభవించి వుండొచ్చు. కాని యుద్ధాన్ని ముగించే విషయంలో నాటో నిర్ణయాన్ని జి-20 దేశాల ప్రకటన ఏ విధంగానూ ప్రభావితం చేయలేదు.

ఢిల్లీ ప్రకటన ఆర్థికాంశాల గురించి అసలు ఏమీ ప్రస్తావించనేలేదా అంటే ప్రస్తావనలైతే ఉన్నాయి. కాని అవి చాలా పైపైన మాత్రమే ఉన్నాయి. ఒక్క నిర్దిష్ట ప్రతిపాదన కూడా అందులో లేదు. పేద దేశాలకు రుణ సహాయం అందించే విషయాన్ని చర్చించేందుకు ఒక అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించాలన్న సూచన కూడా అందులో లేదు. పోనీ నిలకడైన వృద్ధి సాధించే విషయంలోనైనా ఒకటైనా సూచన వచ్చిందా అంటే అదీ లేదు. ప్రకటనలో అటువంటివి ఎలా చోటు చేసుకుంటాయని కొందరు ప్రశ్నించవచ్చు. కాని, కనీసం చర్చయినా జరిగిన దాఖలాలు ఉన్నాయా అంటే అదేమీ లేదు.

ఢిల్లీ ప్రకటనలో మత సహనాన్ని పాటించడం గురించి, భిన్నత్వాలను గౌరవించడం గురించి కొన్ని పేరాలు ఉన్నాయి. అది మంచిదే కాని దాని వల్ల ప్రత్యేకించి ఒరిగేదేమీ లేదు. టర్కీలో ఎర్డొగాన్, ఇండియాలో మోడీ ఒక పక్క తమ తమ దేశాల్లో ఆ ప్రకటనకు పూర్తి విరుద్ధ దిశలో వ్యవహరిస్తున్నా, ఆ ప్రకటన మీద వాళ్ళూ సంతకాలు చేశారు. అందువలన అటువంటి ప్రస్తావనలకు ఎంత విలువ ఉంటుందో తెలుస్తూనే వుంది.

ఢిల్లీ ప్రకటన ఆర్థికాంశాల గురించి అసలు ఏమీ ప్రస్తావించనేలేదా అంటే ప్రస్తావనలైతే ఉన్నాయి. కాని అవి చాలా పైపైన మాత్రమే ఉన్నాయి. ఒక్క నిర్దిష్ట ప్రతిపాదన కూడా అందులో లేదు. పేద దేశాలకు రుణ సహాయం అందించే విషయాన్ని చర్చించేందుకు ఒక అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వహించాలన్న సూచన కూడా అందులో లేదు. పోనీ నిలకడైన వృద్ధి సాధించే విషయంలోనైనా ఒకటైనా సూచన వచ్చిందా అంటే అదీ లేదు. ప్రకటనలో అటువంటివి ఎలా చోటు చేసుకుంటాయని కొందరు ప్రశ్నించవచ్చు. కాని, కనీసం చర్చయినా జరిగిన దాఖలాలు ఉన్నాయా అంటే అదేమీ లేదు.

ఇలా ఎందుకు జరిగింది అని ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న మన దేశ ప్రభుత్వం దాని నుండి గరిష్టంగా ప్రచార లబ్ధి పొందాలని మాత్రమే చూసింది. ఆ విధంగానే ప్రచారం చేసుకోగలిగింది కూడా. ఇక ప్రస్తుత సంక్షోభానికి ప్రధానంగా బలౌతున్నదీ, ఐఎంఎఫ్ రుద్దిన "పొదుపు చర్యల" కింద నలిగిపోతున్నదీ పేద దేశాలు. వాటికి ఈ సమావేశంలో ప్రాతినిధ్యమే లేదు. ఇక అభివృద్ధి చెందిన దేశాలైతే అసలు సంక్షోభం ఎక్కడుందని అంటూ దబాయిస్తున్నాయి (మరోపక్క ఆ దేశాలలో ప్రభుత్వానుకూల ఆర్థికవేత్తలు మాత్రం సంక్షోభం ఉందని అంగీకరిస్తున్నారు). అందుచేత జి-20 సమావేశాల్లో ఆ యా దేశాలు తమ తమ కారణాల రీత్యా పాల్గొన్నాయే తప్ప ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి అవి పెద్దగా పట్టించుకోలేదు.

ఇప్పుడు ఒక ప్రశ్న తలెత్తుతుంది. ఈ సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ప్రస్తుత ఆర్థిక సంక్షోభం గురించి పట్టనట్టు ఎలా ఉండగలుగుతున్నాయి? గతంలో పెట్టుబడిదారీ ప్రభుత్వాలకు నిరుద్యోగ సమస్య పట్ల చాలా ఆందోళన ఉండేది. పెట్టుబడిదారీ వ్యవస్థను రక్షించేందుకు కంకణం కట్టుకున్న ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ "పెట్టుబడిదారులలో ఉండే వ్యక్తిగత పోకడల ఫలితంగా తలెత్తే నిరుద్యోగాన్ని ఈ ప్రపంచం సహిస్తూ వుండడం ఇంకెంతమాత్రమూ సాధ్యం కాదు" అని ప్రకటించాడు. ఆ కాలంలో నిరుద్యోగం ఆర్థిక మాంద్యం యొక్క పర్యవసానంగా ఉండేది. ఆర్థిక మాంద్యంలో పెట్టుబడిదారుల లాభాలు కూడా పడిపోతాయి. ఇటు పెట్టుబడిదారులు, అటు కార్మికులు, ఇరుపక్షాలూ సంక్షోభం వలన నష్టపోయే పరిస్థితి ఉండేది. కాని ప్రస్తుత పెట్టుబడిదారీ సమాజంలో ఆవిధంగా లేదు. ఉత్పత్తిని పెంచడం ద్వారా మాత్రమే లాభాలను పెంచుకోగలం అనే పరిస్థితి ఇప్పుడు లేదు. ద్రవ్య పెట్టుబడి లావాదేవీలద్వారా లాభాలలో గణనీయమైన భాగం సమకూరు తోంది. అందుచేత సంక్షోభ కాలంలో కూడా పెట్టుబడిదారుల లాభాలు బాగా పెరుగుతూనే వున్నాయి. ఈ ద్రవ్య పెట్టుబడి లావాదేవీలలో ఏ విధమైన అదనపు విలువా ఉత్పత్తి కాదు. అందుచేత ద్రవ్య పెట్టుబడి వనరులను చేజిక్కించుకోడం మీద దృష్టి పెడుతుంది. అందుచేత ఒకపక్కన ఉత్పత్తిలో పెరుగుదల లేకపోయినా, ప్రభుత్వ రంగ ఆస్తులపైన, చిన్న పెట్టుబడిదారుల ఆస్థులపైన, సహజ వనరులపైన దృష్టి పెట్టి వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం మీద బడా కార్పొరేట్లు కేంద్రీకరిస్తారు. అంటే, అదనపు విలువను చేజిక్కించుకోడంతో బాటు నేరుగా ఆస్తులను కూడా స్వాధీనం చేసుకోడానికి సిద్ధపడతారు. ఇంతవరకూ సరుకులుగా పరిగణింపబడని వాటిని కూడా సరుకులుగా మార్చివేస్తారు (పెట్టుబడి కేంద్రీకరణ అనేది కొల్లగొట్టి పోగేసుకోవడం ద్వారా జరుగుతుంది). అందుచేత ఆర్థిక మాంద్యం అనేది ప్రస్తుత పెట్టుబడిదారీ సమాజంలో ఆధిపత్య స్థాయిలో ఉన్న కార్పొరేట్ల ప్రయోజనాలకు అంతగా ఆటంకంగా పరిగణించబడదు.

కాని పెద్ద స్థాయిలో పెరిగిపోయే నిరుద్యోగానికి, పేదరికానికి కారణ మయ్యే ఈ విధానాల వలన సంభవించే సామాజిక అస్థిరత్వం మాటేమిటి? నిరుద్యోగం గురించి, దానిని అదుపు చేయడంలో పెట్టుబడిదారీ వర్గం తీసుకోవలసిన బాధ్యత గురించి ఆనాడు కీన్స్ చెప్పిన సందర్భానికి, నేడు పెట్టుబడిదారీ వర్గం నిరుద్యోగం పట్ల నిర్లిప్తంగా ఉంటున్న సందర్భానికి మధ్య తేడాను మనం చూడాలి. బోల్షివిక్ విప్లవం విజయవంతం కావడం, సోషలిజం అనేది సమీప కాలంలోనే వచ్చే అవకాశాలు కనిపిస్తూండడం కీన్స్ సిద్ధాంతాన్ని బలంగా ప్రభావితం చేశాయి. ఆ కాలంలో నిరుద్యోగాన్ని పరిష్కరించే చర్యలు వెంటనే గనుక చేపట్టకపోతే కార్మికవర్గానికి పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల విముఖత బాగా పెరిగి వ్యవస్థనే మార్చే దిశగా కార్యాచరణకు వారు సిద్ధపడే అవకాశం ఉంది. కాని ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదు. ఉనికిలో ఉన్న సోషలిజం దెబ్బ తినడంతో సంపన్న పెట్టుబడిదారీ దేశాలకు సోషలిజం వచ్చేస్తుందేమో అన్న భయం ఏమాత్రమూ లేదు. ఆ దేశాల ఆధిపత్యాన్ని కొనసాగించే విషయంలో అవి కొన్ని సవాళ్ళను ఎదుర్కొంటున్నమాట వాస్తవమే. కాని ఆ సవాళ్ళు పెట్టుబడిదారీ వ్యవస్థనే సైద్ధాంతికంగా సవాలు చేసే స్థాయిలో లేవు. కీన్స్ కాలంలో అటువంటి సైద్ధాంతిక సవాలు కూడా ఉంది. ఇప్పుడు కార్మికవర్గం నుంచి ఎదురయ్యే ఎటువంటి సవాలునైనా ఫాసిస్టు శక్తుల సహాయంతో దెబ్బ తీయవచ్చునని అవి భావిస్తున్నాయి.

ఐతే అవన్నీ పిచ్చి భ్రమలే. ప్రస్తుతం సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో భారీ స్థాయిలో కార్మిక వర్గ పోరాటాలు చెలరేగుతున్నాయి. బోల్షివిక్ విప్లవం వస్తుందని ఆనాడు పెట్టుబడిదారీ వర్గం ఊహించిందా? వాళ్ళ ఊహలకు అందని రీతిలో ఆనాడు విప్లవం జయప్రదం కాలేదా?

(స్వేచ్ఛానుసరణ)

పోరాటం

విశాఖ ఉక్కును ప్రజలే కాపాడుకోవాలి

కె. లోకనాథం

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను అమ్మివేయాలని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని... తెలుగు ప్రజలు పోరాడి...32 మంది ప్రాణ త్యాగాలతో, 16 వేల మంది రైతుల త్యాగ ఫలంగా సాధించుకున్న ఈ ప్లాంట్‌ను రక్షించుకుని తీరతామని...స్టీల్‌ప్లాంట్ కార్మికులు, ఈ ప్రాంత ప్రజలు గత వెయ్యి రోజులుగా పోరాడుతున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు సరికదా దీనిని అమ్మడం సాధ్యం కాకపోతే మూసివేస్తామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి బెదిరింపులకు పూనుకున్నారు. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రజలు, కార్మికులు నీరసపడిపోయి, ఉద్యమాన్ని వదిలేస్తారని నరేంద్ర మోడీ ప్రభుత్వం భావించింది. అయితే వారి అంచనాలకు భిన్నంగా రెట్టించిన ఉత్సాహంతో, పట్టుదలతో కార్మికులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి, దేశవ్యాప్తంగా కూడా వీరి పోరాటానికి మద్దతు లభిస్తోంది. మన దేశంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థ పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటానికి ఇంత విశాలమైన మద్దతు లభించడం చాలా అరుదు.

విభజిత ఆంధ్ర రాష్ట్రంలోనే అతి పెద్ద పరిశ్రమగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇటువంటి సంస్థను రక్షించుకోవడం ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోగలం. కానీ దీనికి భిన్నంగా, చాలా విచిత్రంగా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు వ్యవహరిస్తున్నాయి. అధికార వైసిపి మొక్కుబడిగా అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులిపేసుకుంది. కానీ రాష్ట్ర ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కనీస ప్రయత్నం కూడా చేయడంలేదు. ప్రతిపక్ష టిడిపి రాష్ట్ర వైసిపిని విమర్శించడం తప్ప ప్లాంటును అమ్మేస్తామని తెగేసి చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట కూడా అనడంలేదు. ఇక ప్రశ్నిస్తానని బయలుదేరిన జనసేన అధినేత ఆ పని వదిలేసి రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వ పంచన చేరారు. తమలో తాము కలహించుకోవడం తప్ప రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు ఎంతో ద్రోహం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని మాత్రం పల్లెత్తు మాట అనడానికి కూడా ఈ మూడు పార్టీలు సాహసించడం లేదు. దేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపి ఎజెండాను అమలు చేసేవిగా వున్నాయి తప్ప ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రయోజనాల కోసం లేవనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి.

ఇదే అవకాశంగా భావించి కేంద్ర మోడీ ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంటును అష్టదిగ్బంధనం చేస్తోంది. ఉత్పత్తిని ఏకపక్షంగా తగ్గించి వేసింది. మూడవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను నిలిపివేసింది. విడివిడిగా ముక్కలు చేసి అమ్మాలని కుట్రలు పన్నుతోంది. ఉన్నత స్థాయి అధికారులతో సహా ఉద్యోగుల ఖాళీలను నింపడం లేదు. రోజువారీ పనులకు అవసరమైన వర్కింగ్ క్యాపిటల్ కూడా లేకుండా చేస్తోంది. దేశంలోని ప్రైవేట్ రంగంతో సహా అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత ముడి సరుకులను, గనులను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సొంతగనులు కేటాయించడానికి ససేమిరా నిరాకరిస్తోంది. దీనికి తోడు ఇప్పటి వరకు తక్కువ ధర చెల్లించి ఇనుప ఖనిజాన్ని కొంటున్న ఛత్తీస్‌గఢ్ లోని ఎన్‌ఎండిసి నుండి ఇక మీదట కొనుగోలుకు అనుమతించకుండా, దూర ప్రాంతంలోని కర్ణాటక నుండి కొనుగోలు చేసుకోమని తెలిపింది. తద్వారా రవాణా ఖర్చులు పెరిగి స్టీల్‌ప్లాంట్ మరింత కష్టాల్లోకి నెట్టబడుతుంది. మరోపక్క విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ముడి సరుకులు అన్‌లోడ్ చేయకుండా పక్కనే ఉన్న అదానీకి చెందిన గంగవరం పోర్టు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ఇబ్బందులు పెడుతూ, పెనాల్టీలు విధిస్తోంది. ప్లాంట్ లోని కీలకమైన ఆక్సిజన్ ప్లాంట్‌ను ప్రైవేటు పరం చేస్తున్నారు. మొత్తం ప్లాంట్ విలువను తగ్గించి చూపి, కారుచౌకగా తమ కార్పొరేట్ మిత్రులకు ధారాదత్తం చేయజూస్తున్నారు. 1400 ఎకరాల స్టీల్‌ప్లాంట్ భూమిని ఇప్పటికే గంగవరం పోర్టుకు ఇచ్చేశారు. ఇప్పుడు మరలా మరింత భూమిని అమ్మేయడానికి పావులు కదుపుతున్నారు. అదానీ పోర్టుకి వెయ్యి ఎకరాల భూమిని కేటాయించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది.

రాష్ట్రాభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తోంది. ఉత్తరాంధ్రలో అత్యధికంగా ఉన్న గిరిజనులకు రిజర్వేషన్ల ద్వారా ఇక్కడ ఉపాధి లభిస్తోంది. దీన్ని ప్రైవేట్‌పరం చేయడమంటే దళితులు, గిరిజనులు, బిసిలు ఉపాధి కోల్పోయి సామాజిక న్యాయం హరించుకు పోతుంది. నేటికీ ప్లాంట్‌లో ఉపాధి కోసం ఎదురు చూస్తున్న 8500 మంది నిర్వాసితుల ఆశలు అడియాశలు అవుతాయి. ప్లాంట్ పూర్తి స్థాయిలో నడిస్తే మరో పాతిక వేల మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీనివల్ల ఉత్తరాంధ్ర మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ఉత్తరాంధ్ర వెనుకబాటులోకే నెట్టబడుతుంది.

ఈ రకంగా అన్ని విధాలుగా స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరిచే చర్యలకు కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పాల్పడుతోందని స్పష్టంగా తెలుస్తోంది. అదే సందర్భంలో ఈ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని రాష్ట్రం లోని ప్రధాన మూడు రాజకీయ పార్టీలు ఎదుర్కోలేవని, అంతే కాకుండా ఈ మూడు పార్టీలు కేంద్ర బిజెపికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరిస్తున్నాయని కూడా తేటతెల్లమై పోయింది. అందువల్ల పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడం కేవలం తెలుగు ప్రజల చైతన్యం మీదనే నేడు ఆధారపడి ఉంది. తెలుగు ప్రజల పౌరుషాన్ని మరొకసారి చూపించాల్సిన సమయం ఆసన్నమైంది.

ఈ ప్లాంట్‌ను అమ్మేయడానికి కేంద్ర ప్రభుత్వం దగ్గర ఎటువంటి సహేతుకమైన కారణం కూడా లేదు. ప్రపంచంలోనే అగ్రగామి స్టీలు ఉత్పత్తి చేసే సంస్థగా మన విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉంది. అతి తక్కువ మంది కార్మికులతో దేశంలోనే అత్యధిక ఉత్పాదకత కలిగిన ప్లాంట్ మనదే. కేంద్ర ప్రభుత్వం పెట్టిన కేవలం రూ.4500 కోట్ల పెట్టుబడికిగాను ఇప్పటివరకు మన ప్లాంట్ కేంద్ర ప్రభుత్వానికి పన్నులు, ఇతర మార్గాల ద్వారా రూ.45 వేల కోట్లకు పైగా చెల్లించింది. అందువల్ల నష్టాలు వస్తున్నాయి కాబట్టి దీన్ని అమ్మేస్తున్నామనే వాదన పూర్తి అసంబద్ధం. లాభాలలో ఉన్న ప్రభుత్వ సంస్థలను కూడా తెగనమ్మడమే నేటి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానంగా ప్రకటించింది.

రాష్ట్రాభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తోంది. ఒకప్పుడు ఉత్తరాంధ్ర వలస ప్రాంతంగా వుండేది. విశాఖ ఇండస్ట్రియల్ హబ్‌గా ఏర్పడిన తరువాత ఎంతో కొంత ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని రైతులు, కూలీల కుటుంబాల నుండి అనేకమంది యువకులకు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఉపాధి కల్పిస్తోంది. ఉత్తరాంధ్రలో అత్యధికంగా ఉన్న గిరిజనులకు రిజర్వేషన్ల ద్వారా ఇక్కడ ఉపాధి లభిస్తోంది. దీన్ని ప్రైవేట్ పరం చేయడమంటే దళితులు, గిరిజనులు, బిసిలు ఉపాధి కోల్పోయి సామాజిక న్యాయం హరించుకు పోతుంది. నేటికీ ప్లాంట్‌లో ఉపాధి కోసం ఎదురు చూస్తున్న 8500 మంది నిర్వాసితుల ఆశలు అడియాశలు అవుతాయి. ప్లాంట్ పూర్తి స్థాయిలో నడిస్తే మరో పాతిక వేల మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీనివల్ల ఉత్తరాంధ్ర మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ఉత్తరాంధ్ర వెనుకబాటులోకే నెట్టబడుతుంది.

ఇప్పటికే కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీ ఇచ్చి కూడా ఆచరణలో నిరాకరిస్తోంది. వెనుకబడ్డ ఉత్తరాంధ్ర, రాయలసీమల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలు ఒక ప్రహసనంగా మార్చివేసింది. ఫలితంగా ఈ తొమ్మిదేళ్ళ కాలంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కాకపోగా మరింత వెనుకబాటులోనికే నెట్టబడింది. పేదరికం పెరిగింది. వలసలు పెరిగాయి. ఇవి చాలదన్నట్లు రాష్ట్ర విభజన చట్టంలోని విద్యాసంస్థల నిర్మాణాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. గిరిజన యూనివర్సిటీ నిర్మాణ శంకుస్థాపనకే ఇంత కాలం పట్టింది. ఇక నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో తెలియదు. పెట్రో యూనివర్సిటీ ఇప్పటికీ పిట్టగోడల స్థితిలోనే ఉంది. విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ కేవలం ప్రకటనలకే పరిమితమైంది తప్ప నేటికీ ఆచరణ రూపం దాల్చలేదు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టు ఊసే మరిచింది. ఈ విధంగా అన్ని రకాలుగా మన రాష్ట్రానికి, ప్రాంతానికి ద్రోహం చేస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎండగట్టకపోవడం రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు అన్యాయం చేయడమే అవుతుంది.

రాష్ట్రాభివృద్ధితో పాటు, ఈ ప్రాంత అభివృద్ధిలో విశేష పాత్ర పోషిస్తున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించుకోవడం ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోగలం. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఈ పని చేయలేవని ఇప్పటికే స్పష్టమైంది. అందువల్ల తెలుగు ప్రజలు విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న ప్లాంటును పరిరక్షించుకోవడానికి కూడా ప్రజలే ముందుకు రావాలి. ఈ కర్తవ్య నిర్వహణలో ప్లాంట్ పరిరక్షణకు విస్తృతమైన ప్రజా మద్దతు కూడగట్టాలనే లక్ష్యంతో సిపిఎం పార్టీ ఉత్తరాంధ్ర మోటార్ సైకిల్ యాత్ర చేపట్టింది. ఇచ్ఛాపురం నుండి పాయకరావుపేట వరకు మైదాన, పట్టణ, గిరిజన ప్రాంతాల గుండా ఈ యాత్ర ఈనెల సెప్టెంబర్ 20 నుండి 29 వరకు పది రోజుల పాటు సాగనుంది. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ప్రతిఘటన తప్పదని, ఇంత ద్రోహానికి పాల్పడిన నరేంద్ర మోడీ ప్రభుత్వం, వారికి మద్దతిచ్చే పార్టీలు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదనే హెచ్చరిక ఈ యాత్ర ద్వారా ఈ ప్రాంత ప్రజలు చేయాలి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు/

హైకోర్టులో ముగిసిన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

అని కోరారు.

ఏసీబీ కోర్టులో రేపటికి వాయిదా

చంద్రబాబునాయుడి క్వాష్ పిటిషన్ రాష్ట్ర హైకోర్టులో తీర్పు రిజర్వులో ఉన్నందున ఏసిబి కోర్టు కూడా సిఐడి దాఖలు చేసిన చంద్రబాబునాయుడి కస్టడీ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అదే విధంగా చంద్రబాబునాయుడి బెయిల్, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై విచారణను కూడా వాయిదా వేసింది. ఈ పిటిషన్లపైన నెల 21న విచారణ నిర్వహిస్తామని న్యాయస్థానం తెలిపింది.

విచారణకు ఫైబర్ నెట్ కేసు

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడి రిమాండ్‌లో వుండగా ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులకు సంబంధించి అక్రమాలు జరిగాయని ఇప్పటికే పిటీ వారెంట్ దాఖలు చేసిన సిఐడి తాజాగా ఫైబర్ నెట్ కేసులో కూడా మరో పిటీ వారెంట్‌ను దాఖలు చేసింది. ఫైబర్‌నెట్ కేసులోటెండర్లకు పోతం దా బ్లాక్ లిస్ట్‌లో వున్న టెరాసాఫ్ట్ అనే కంపెనీ కి కాంట్రాక్టు కట్టబెట్టి అక్రమాలకు పాల్పడ్డారని సిఐడి పిటిషన్‌లో ఎర్కొంది. ఈ పిటిషన్‌ను ఏసిబి కోర్టు విచారణకు స్వీకరించింది.

బెయిల్ కేసు 21కి వాయిదా

అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ డిజైన్లను మార్పు చేసి భూ దందాలకు పాల్పడ్డారనే అభియోగాల కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ కె సురేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్ కాపీ ఇప్పుడే అందిందని చంద్రబాబు తరుపున సీనియర్ న్యాయవాది పోసాని చెప్పారు. విచారణ గురువారానికి వాయిదా వేయాలని సిఐడి తరుపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి కోరారు. గురువారం మధ్యాహ్నం 2:15 గంటలకు వాయిదా పడింది.

ఉపాధి హామీ పథకంపై దాడులను నిరసిస్తూ

11న దేశవ్యాప్తంగా ఆందోళనలు

ఎఐకెఎస్, బికెఎంయు, ఎఐఎడబ్ల్యుయు, ఎఐఎఆర్‌ఎల్‌ఎ, ఎఐఎకెఎస్‌యు పిలుపు

న్యూఢిల్లీ : గ్రామీణ నిరుపేదలకు, అత్యంత అణచివేతకు గురైన వర్గాలకు జీవనోపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఇజిఎ)ని మనుగడలో లేకుండా చేసేందుకు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం గత 9ఏళ్ళ నుండి కుట్రలు పన్నుతోంది. ఆ పథకంపై ప్రభుత్వం చేసే విధానపరమైన దాడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అక్టోబరు 11న నిరసనలు పాటించాలని రైతు, కార్మిక సంఘాలైన ఎఐకెఎస్, బికెఎంయు, ఎఐఎడబ్ల్యుయు, ఎఐఎఆర్‌ఎల్‌ఎ, ఎఐఎకెఎస్‌-లు పిలుపునిచ్చాయి. సాధారణంగా వ్యవసాయ కార్మికులు, గ్రామీణ కూలీల వేతనాలు క్షీణిస్తున్నా, చాలా ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద వేతనాలు మాత్రం స్థిరంగా వుంటున్నాయి, లేదా కాస్త పెరుగుదల నమోదు అవుతోంది.

వాస్తవాలు ఇలా వున్నప్పటికీ ఈ పథకాన్ని రూపుమాపేయాలని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ఇందుకు కారణమవుతున్నాయి. ఈ పథకం అనవసరమైనదని, దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తోందని ఆ విధానాలు పేర్కొంటున్నాయి. వరుసగా బడ్జెట్లలో తగినంతగా నిధులు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం ప్రధానంగా దారుణమైన దెబ్బ తీసింది. ఈ ఏడాది ఇప్పటివరకు 91శాతం నిధులు కేటాయించినవి ఖర్చు పెట్టేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. పని ప్రదేశాల్లో ఆన్‌లైన్ హాజరు నమోదు చేయించుకోవడం, ఆధార్ ప్రాతిపదికన చెల్లింపులు ఇవన్నీ పెద్ద సమస్యలుగా మారాయి.

పార్లమెంట్‌లో అందజేసిన సమాచారం ప్రకారం, ఈ ఏడాది 51891168 జాబ్ కార్డులను నిరాధారమైన కారణాలతో తొలగించారు. ఇటీవలే గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగే పనుల పర్యవేక్షణకు డ్రోన్‌లను ఉపయోగించాలని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఒక కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. దానికోసం కొత్తగా కేటాయింపులేవీ జరపకపోయినా, డ్రోన్ సాంకేతికతను ఉపయోగించుకోవడంలో నైపుణ్యత కలిగిన సంస్థల సేవలను అద్దెకు తీసుకోవాల్సిందిగా రాష్ట్రాలను కోరారు. ప్రతిరోజూ ఉపాధి కార్మికులకు కొత్త సమస్యలు సృష్టించేందుకు ఇవన్నీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎత్తుగడలు. [illegible] ఈ పథకం పట్ల ఆసక్తిని కనబరచనీయకుండా కార్మికులను నిరుత్సాహానికి గురి చేసే కుట్రలే ఇవన్నీ. ఉపాధి కార్మికులు ఈ ఎత్తుగడలన్నింటినీ తోసిరాజని, పథకం అమలు కోరుతూ అక్టోబరు 11న దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నారు. అన్ని సంబంధిత సంస్థలు, ప్రగతిశీల వ్యక్తులు ఈ నిరసనలు, ఆందోళనల్లో పాల్గొని జయప్రదం చేయాలి. ప్రస్తుత నిరుద్యోగం అధికంగా వున్న సమయంలో ప్రభుత్వం ఈ ఉపాధి హామీపథకాన్ని బలోపేతం చేసి, అదనపు కేటాయింపులు జరిపి, దాని అమలును సులభతరం చేయాలి.

కొత్త పార్లమెంటు భవనంలోకి..

ఆటంకాలను అధిగమించండి : ఉప రాష్ట్రపతి

న్యూఢిల్లీ : నూతన పార్లమెంటు కార్యకలాపాలు మంగళవారం నుండి ప్రారంభమైనాయి. పాత భవనం సెంట్రల్ హాలులో సమావేశమైన ఎంపిలు అక్కడ నుండి పాదయాత్రగా నూతన భవనానికి చేరుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు నడిచారు. మంత్రులు, ఎంపిలు ఆయనను అనుసరించారు. సెంట్రల్ హాలులోని రాజ్యాంగ పుస్తకాన్ని కూడా నూతన భవనంలోకి తరలించారు. సభలోకి సభ్యులు చేరిన వెంటనే జాతీయ గీతం ఆలపించారు. సభ్యులు వారికి కేటాయించిన సీట్లలో కూర్చున్న తరువాత స్పీకర్ కొద్దిసేపు మాట్లాడారు. ఆ వెంటనే ప్రధాని తొలి ప్రసంగం చేశారు. ప్రాచీన ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఆధునిక భారతీయ తత్వాలకు కలబోతగా నూతన పార్లమెంటు భవనాన్ని ఆయన అభివర్ణించారు. అంతకుముందు పాత పార్లమెంటులోని సెంట్రల్ హాలులో సభ్యుల నుద్దేశించి మాట్లాడిన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటటటు కార్యక్రమాలకు కలిగించే ఆటంకాలను అధిగమించి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారాన్ని, ఏకాభిప్రాయ విధానాన్ని అలవర్చుకోవాలన్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P)

E Procurement Tender Notice

Lr.No.07/MAU61-USI(OTH)/29/2023-CETT Dt. 16.09.2023

Name of Work : Providing Housekeeping services and other maintenance for APCRDA Unit Office at Thulluru, Guntur Dist for period of One Year" - **ECV-Rs.6,53,102/-**

The bid can be downloaded on AP e-procurement portal from **21.09.2023** to **05.10.2023** up to **14.00 Hrs.** Due date for submission of Bid **05.10.2023** up to **15.00 Hrs,** Technical bid opening **05.10.2023 @16.00 Hrs.** For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner,
APCRDA, Vijayawada

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్
డి.నెం.76-8-4, స్వాతి థియేటర్ రోడ్డు, భవానీపురం, విజయవాడ-520012. మొబైల్ నెం. : 99590 23344

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేదీ.27.09.2023 అనగా బుధవారం మధ్యాహ్నం 3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
1494951000007212	**వెంకట శ్రీధర్ సాధు,** డి.నెం. 1-4-74/3ఎఫ్, అరవింద స్ట్రీట్, విద్యాధరపురం, విజయవాడ -520012.	1	25.200

తేది : 19.09.2023, ప్రదేశం : విజయవాడ   సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ

అదుపులో నిఫా కేసులు.. ఆంక్షలు సడలింపు

తిరువనంతపురం: కేరళలో నిఫా వైరస్ కేసులు అదుపులోనే ఉన్నాయి. ఈ నెల 16 నుంచి కొత్త కేసులు నమోదు కాలేదు. దీంతో కొజికోడ్ జిల్లాలోని పలు పంచాయతీల్లో ఆంక్షలు సడలించారు. ఈ విషయాన్ని జిల్లా విపత్తు నిర్వహణ శాఖ ప్రకటించింది. ఈ నెల 16 నుంచి రాష్ట్రంలో కొత్త కేసులు నమోదు కాలేదు. హై రిస్క్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న 218 మంది నమూనాలను పరీక్షించగా.. నెగెటివ్ లక్షణాలు కనిపించాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. దీంతో జిల్లాలోని 53 వార్డులు, పంచాయతీల్లో ఆంక్షలను సడలించినట్లు ప్రభుత్వం తెలిపింది. కంటైన్మెంట్ జోన్ల పరిధిలో ఉన్న దుకాణాలను రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంచవచ్చు. మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయి. అయితే నిఫా పూర్తిగా నియంత్రణ కాకపోవడంతో కచ్చితంగా మాస్క్, సానిటైజర్లను వినియోగించాలని సూచించింది. దీంతోపాటు భౌతిక దూరం పాటించాలని ఆంక్షల్లో పేర్కొంది. కొత్త నిబంధనలు వచ్చేంత వరకు ఈ ఆంక్షలు సడలింపు అమలవుతాయని తెలిపింది. అయితే టెస్ట్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నవారు, నిఫా సోకిన వారు కఠినమైన ఆంక్షలను కచ్చితంగా పాటించాలని పేర్కొంది. ఆరోగ్య శాఖ సూచన మేరకు క్వారంటైన్‌లో ఉండాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

సమైక్యతే తారక మంత్రం!

- ఐరాస జనరల్ అసెంబ్లీ 78వ వార్షిక సమావేశాల ప్రారంభ వేడుకలో నేతల పిలుపు

న్యూయార్క్ : సమైక్యతతో వ్యవహరిస్తూ ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సంక్షోభాలను అధిగమించాలని, అభివృద్ధి లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని ప్రపంచ నేతలు కోరారు. ఇక్కడ జరుగుతున్న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ) 78వ సమావేశాలకు నేతలు విచ్చేశారు. శుక్రవారం వరకు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి.

ఐక్యరాజ్య సమితి విధించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను పేర్కొంటూ అభివృద్ధిపై, వాతావరణ మార్పులపై పేద, వర్ధమాన దేశాలు ప్రధానంగా దృష్టి పెట్టాయి. కాగా మరోవైపు, అమెరికా నేతృత్వంలోని పశ్చిమ దేశాలు మాత్రం ఉక్రెయిన్ సంక్షోభంపై చీలికలు తీసుకురావడానికి ఈ బహుళ వేదికను ఉపయోగించుకోవడానికి ప్రయత్నించాయి. దాంతో కరోనా తర్వాత మొదటిసారిగా జరిగిన పూర్తి స్థాయి సమావేశాలపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

అనేక వర్ధమాన దేశాలు తీవ్రమైన అభివృద్ధి సవాళ్ళను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి 2030 ఎజెండా, దాని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శీఘ్రగతిన కార్యాచరణ ఎలా వుండాలనే దానిపై ఈ ఏడాది సమావేశాల్లో ప్రధానంగా దృష్టి పెట్టాల్సి వుంది. అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమావేశాలకు హాజరు కావడంతో అమెరికా నేతృత్వంలోని పశ్చిమ దేశాల కూటమి, అభివృద్ధిని భౌగోళిక రాజకీయాలకు ముడిపెట్టడానికి ప్రయత్నించింది. దాంతో ఇతర దేశాలు కూడా తమకు కావాల్సిన పక్షం వైపునకు వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు.

"ఈ సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రజలు తమ నేతల వైపు చూస్తున్నారు." అంటూ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ సమావేశాలకు ముందు వ్యాఖ్యానించారు. బహుళ రకాలైన సంక్షోభాలు, ఘర్షణలను ప్రతిబింబించేలా ఈ ఏడాది సమావేశాల్లో 145మంది నేతలు ప్రసంగించనున్నారు. అధ్వాన్నమవుతున్న వాతావరణ మార్పులు, పెరుగుతున్న అంతర్జాతీయ జీవన వ్యయ సంక్షోభం, నాటకీయమైన సాంకేతిక అవాంతరాలు వంటి పలు సవాళ్ళను ఎదుర్కొంటున్న నేటి పరిస్థితుల్లో మాటల కన్నా చేతలకే ప్రాధాన్యత వుండాలని గుటెరస్ ఇప్పటికే స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయ విభజనలనేవి ప్రతిస్పందించే సామర్థ్యాన్ని దెబ్బ తీస్తున్నాయని అన్నారు.

నిజాయితీతోకూడిన బహుళవాదాన్ని పరిరక్షించుకోవాలి : చైనా ఉపాధ్యక్షుడు

గత శతాబ్ద కాలంలోనే ఎన్నడూ లేనంతగా వేగవంతమైన మార్పులను ఈనాడు ప్రపంచం చూస్తోంది. ఇందుకు అనేక అస్థిరమైన, అనిశ్చితితో కూడిన కారణాలు పెనవేసుకున్నాయి. అంతర్జాతీయంగా పరిస్థితి చాలా సంక్లిష్టంగా, విషాదంగా వుంది. ఇటువంటి పరిస్థితుల్లో నిజాయితీతో కూడిన బహుళవాదాన్ని, పటిష్టమైన ఐక్యరాజ్య సమితిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని చైనా ఉపాధ్యక్షుడు హన్ ఝెంగ్, యుఎన్ చీఫ్ గుటెరస్‌తో మాట్లాడుతూ చెప్పారు. చైనా ఎల్లప్పుడూ ప్రపంచ శాంతి నిర్మాతగా, ప్రపంచ అభివృద్ధికి దోహదకారిగా, అంతర్జాతీయ వ్యవస్థ పరిరక్షకురాలిగా వుంటుందని హన్ చెప్పారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఐక్యరాజ్య సమితి కీలక పాత్ర పోషించేందుకు మద్దతునిస్తుందన్నారు.

సమావేశాలకు ఎవరు వస్తున్నారు, ఎవరు రావడం లేదనే అంశాలకు ప్రాధాన్యతనివ్వకుండా చేసిన హామీలను ప్రభుత్వాలు ఎంతవరకు ఎలా నెరవేరుస్తున్నాయో చూడడంపైనే దృష్టి పెట్టడం ముఖ్యమని అన్నారు. పశ్చిమ దేశాలు, వర్ధమాన దేశాల మధ్య వ్యత్యాసాలు, మరికొన్ని సార్లు ఉద్రిక్తతలనేవి ఈ ఏడాది సమావేశాల ప్రణాళికలో ప్రధాన కారకంగా వున్నాయని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది. అమెరికా, దాని యురోపియన్ మిత్రపక్షాలు రష్యా, చైనాలతో విసిగిపోయి, వర్ధమాన దేశాలతో సంబంధాలను పటిష్టపరుచుకోవాలని నిర్ణయించుకున్నాయని టైమ్స్ పేర్కొంది.

భారత్‌తో వాణిజ్య చర్చలు కొనసాగుతాయి : బ్రిటన్

లండన్ : కెనడాలో సిక్కు వేర్పాటువాద నాయకుడి హత్యపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలు భారత్‌తో సాగుతున్న తమ వాణిజ్య చర్చలను ప్రభావితం చేయబోవని బ్రిటన్ ప్రభుత్వం మంగళవారం తెలిపింది.

భారత్-బ్రిటన్ సంబంధాలను ఈ అంశం ప్రభావితం చేస్తుందా అని ప్రధాని రిషి సునాక్ ప్రతినిధిని ప్రశ్నించగా, కెనడా అధికారులతో బ్రిటన్ టచ్‌లో వుందని చెప్పారు. ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్యతో భారత్‌కు సంబంధాలున్నాయని వచ్చిన 'విశ్వసనీయమైన ఆరోపణలు'ను పరిశీలిస్తున్నామని సోమవారం కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడెయు ప్రకటన చేసిన నేపథ్యంలో కెనడా, భారత్ దౌత్యవేత్తను బహిష్కరించింది.

కాగా కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలను "అసంబద్ధమైనవి, దురుద్దేశపూరితమైనవి"గా పేర్కొంటూ భారత విదేశాంగ శాఖ మంగళవారం వాటిని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. కెనడా అధికారుల దర్యాప్తు కొనసాగుతున్నందున ఈ దశలో దీనిపై మరింతగా వ్యాఖ్యానించడం సముచితం కాదని బ్రిటన్ ప్రతినిధి పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే భారత్‌తో తమ వాణిజ్య చర్చలపై కసరత్తు సాగుతుందన్నారు. చారిత్రకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దిశగా కృషి చేయాలని ఈ నెల ఆరంభంలో భారత్, బ్రిటన్‌లు నిర్ణయించాయి.

28న బైడెన్‌పై విచారణ

వాషింగ్టన్ : కుటుంబ వ్యాపార కార్యకలాపాలపై అధ్యక్షుడు జో బైడెన్‌పై సాగుతున్న అభిశంసనా విచారణలో భాగంగా ప్రతినిధుల సభలోని రిపబ్లికన్లు వచ్చే వారం మొదటి విచారణ చేపట్టనున్నారు. సెప్టెంబరు 28న ఈ విచారణ జరగనుంది. బైడెన్ కుమారుడు హంటర్ విదేశీ వ్యాపారాల్లో బైడెన్ ప్రమేయం వుందంటూ వచ్చిన ఆరోపణలపై తలెత్తిన రాజ్యాంగ, చట్టబద్ధమైన ప్రశ్నలపై ఈ విచారణలో దృష్టి పెడతారని భావిస్తున్నారు. ఉపాధ్యక్షుడిగా వున్న హయాంలో బైడెన్ చర్యలు అవినీతి సంస్కృతికి నిదర్శనంగా కనిపిస్తున్నాయంటూ ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెక్ కార్తె నేతృత్వంలో రిపబ్లికన్లు విమర్శిస్తున్నారు. కాగా అధ్యక్ష ఎన్నికల ప్రచారం మధ్యలో రిపబ్లికన్లు చేసిన ఈ ప్రయత్నాలను వైట్‌హౌస్ తీవ్రంగా విమర్శించింది. కేవలం రాజకీయం చేయడం కోసమే ఇదంతా చేస్తున్నారని వ్యాఖ్యానించింది. గత 9మాసాలుగా అధ్యక్షుడి కార్యకలాపాలపై దర్యాప్తు సాగుతునే వుంది.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
యస్‌యమ్‌ఇ బ్రాంచి, గుంటూరు-06830, డోర్ నెం.3-28-1914, జి.సుదక్షిణాదేవి కాంప్లెక్స్, 3వ అంతస్తు, క్రోమా షోరూం పైన, బృందావన్ గార్డెన్స్, 3వలైను, మెయిన్ రోడ్డు, స్పెన్సర్స్ ఎదురు, గుంటూరు-522006, ఫోన్: 0863-2355244, ఇ-మెయిల్ : sbi.06830@sbi.co.in

ముందస్తు అమ్మకపు ప్రకటన రూల్ 8(5) మరియు 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి, గుంటూరు(06830)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : మెస్సర్స్ వసంత్ కాటన్ ట్రేడర్స్ తరపున యజమాని : శ్రీ అయిలం కోటేశ్వరరావు, తండ్రి : వీరయ్య, డోర్ నెం.62/5ఎ, వంశీ కృష్ణ రైస్‌మిల్స్ దగ్గర, శ్రీనివాస వేబ్రిడ్జ్ ప్రక్కన, సింహపురి ఎస్టేట్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు & ఫ్లాట్ నెం.113, శ్రీలక్ష్మి గణపతి టవర్స్-11, స్థంబాలగరువు, గుంటూరు & ఫ్లాట్ నెం.101, 1వ అంతస్తు, భరత్ రెసిడెన్సీ, డోర్ నెం.135-55, జెకెసి కాలేజి రోడ్డు, విజయపురి కాలనీ, గుంటూరు, అకౌంట్ నెం. సిసి అకౌంట్ 30265871008, డబ్ల్యూసిటియల్ అకౌంట్ నెం.40408561909, జిఇసియల్ అకౌంట్ నెంబర్లు : 39367243507, 40397061994 మరియు యఫ్‌ఐటియల్ అకౌంట్ నెం. 40408558964** వారిని నోటీసులో ఉదహరించబడిన **ది.03-04-2023** నాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.8,82,97,678/- (అక్షరాల ఎనిమిది కోట్ల ఎనభై రెండు లక్షల తొంభైఏడు వేల ఆరు వందల డెబ్బైఎనిమిది రూపాయలు మాత్రము)** ప్లస్ కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారం తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లించనందున ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.04-04-2023న డిమాండ్ నోటీసు జారీచేయబడినది.**

మీరు బకాయిసొమ్మును మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8(1) ప్రకారము అధికారాలను ఉపయోగించి దిగువ తెలిపిన సంతకందారు **ది.11-07-2023న** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత** తీసుకోవడమైనదని ఇందుమూలముగా తెలియజేయడమైనది. నిబంధనలోని రూల్స్ 8(2) ప్రకారం **ది.18-07-2023న ఆంగ్లదినపత్రిక (దెక్కన్ క్రానికల్) మరియు తెలుగు (ప్రజాశక్తి) వార్తాపత్రికలలో కూడా స్వాధీనత నోటీసును ప్రచురించబడినది.**

మీరు **ది.04-04-2023న** నోటీసులో తెలిపిన బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిమొత్తం చెల్లించాల్సిన అవసరం ఉన్నట్లయితే దిగువ వివరించిన విధంగా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లు/ కొటేషన్‌లను ఆహ్వానించడం ద్వారా ఈ-వేలం/ పబ్లిక్ వేలంలో ఈ నోటీసు తేది నుండి 30 రోజులలో విక్రయించబడుతుందని మీకు దీని ద్వారా తెలియజేయడమైనది.

తనఖావుంచబడిన స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు - సి : పార్ట్ -1 : తనఖావుంచబడిన స్టాక్స్ వివరములు

పార్ట్-2 : స్థిరాస్తి వివరములు : ఆస్థి-1, షెడ్యూల్ 'ఎ': గుంటూరు జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని, గుంటూరు టి.ఎస్ నెం.749 (నల్లపాడు గ్రామ పాత డి.నెం.235/ఎ), 8వ బ్లాక్, 18వ వార్డు, స్థంబాలగరువులోని శ్రీలక్ష్మి గణపతి టవర్స్-II అపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్ నెం.3 లోని 44.683 చ॥గ॥ల విస్తీర్ణములోని అవిభాజిత మరియు అనిర్దేశిత వాటా స్థలము (మొత్తం 879.6/9 చ॥గ॥ల స్థలము) నందలి **గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్‌ఓలో ది.27.07.2006 నాటి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.5524/2006 మరియు ది.27.07.2006 నాటి నిర్మాణం కోసం బిల్డర్ అగ్రిమెంట్ రిజిష్టర్డ్ డీడ్ నెం.5526/2006** ప్రకారం **శ్రీ అయిలం కోటేశ్వరరావు, తండ్రి : వీరయ్యకు చెందిన** ఫ్లాట్ నెం.113కు సంబంధించిన యావదాస్తి. **మొత్తం 879.6/9 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు :** పంచుమర్తి సత్యనారాయణకు చెందిన ఆస్థి (114'-00"), **దక్షిణం :** కేసరి వెంకటేశ్వర్‌రెడ్డి & ఇతరులకు చెందిన ఆస్థి (76'-00"), **పడమర :** మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు (109'-00"), **ఉత్తరం :** మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు (66'-00").

[illegible]

తేది : 12-09-2023   సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్.యమ్.ఇ. బ్రాంచి, గుంటూరు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటిపాడు బ్రాంచి : హరిహర మహల్ ఎదురుగా, కొరిటిపాడు, గుంటూరు - 522007

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : శ్రీ పావులూరి హరీష్‌బాబు, తండ్రి : పి. కృష్ణారావు, ఫ్లాట్ నెం. 401, 3వ అంతస్తు, తారకరామ హైబ్లె అపార్ట్‌మెంట్, 6వ లైన్, జెకెసి కాలేజి రోడ్డు, గుంటూరు, ఎపి - 522006. **కో -అప్లికెంట్ : శ్రీమతి పావులూరి అనూష,** భర్త : పి. హరీష్‌బాబు, ఫ్లాట్ నెం. 401, 3వ అంతస్తు, తారకరామ హైబ్లె అపార్ట్‌మెంట్, 6వ లైన్, జెకెసి కాలేజి రోడ్డు, గుంటూరు, ఎపి - 522006.

నేచర్ ఆఫ్ లిమిట్	లిమిట్స్	సమయం	ది. 31-08-2023 నాటికి బకాయి మొత్తము (రూ.)
Housing Loan 160830100003925	Rs. 15,00,000/-	2014-2015	Rs. 11,29,403-40
Mortgage OD 031431100001194	Rs. 10,00,000/-	2020-2021	Rs. 8,61,924-00
UCPLS 031430100153169	Rs. 1,98,000/-	2020-2021	Rs. 1,37,832-24
		Total	Rs. 21,29,159-64

ప్రాథమిక హామీ : షెడ్యూల్ -ఎ : విజయవాడ, గుంటూరు జిల్లా, పెదపలకలూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు సిటి, 6వ లైన్, జెకెసి కాలేజి రోడ్డు, డి.నెం. 266 వద్ద 11.70 సెంట్లు మరియు డి.నెం. 267 వద్ద ఎకరా 8.64 సెంట్లు మొత్తం ఎకరా 20.34 సెంట్లు పెదపలకలూరు గ్రామం నందు 1048.66 చ॥గ॥లు లేదా 876.73 చ॥మీ॥ల విస్తీర్ణంలోగల తాకరామ హైబ్లె. **హద్దులు : తూర్పు :** నన్నపనేని దేవకీదేవి గారి స్థలము - 155.43 అ॥, **పడమర :** ఇతరులకు చెందిన ఆస్తి - 155.1 అ॥, **ఉత్తరం :** 45 లింకుల వెడల్పు రోడ్డు - 61.05 అ॥, **దక్షిణం :** 45 లింకుల వెడల్పు రోడ్డు - 60.39 అ॥

షెడ్యూల్ -బి : పైన తెల్పిన షెడ్యూల్ ఎ కి చెందిన 1048.66 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా స్థలము 34.95 చ॥గ॥లు లేదా 29.22 చ॥మీ॥ల విస్తీర్ణంతో కలిపి నిర్మించిన అపార్ట్‌మెంట్ 'తారకరామ హైబ్లె అపార్ట్‌మెంట్' నందు ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు 1 కారు పార్కింగ్ ఏరియాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401. (పైన పేర్కొన్న స్థలము వాటాకోసం కేటాయించబడినది) **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **పడమర :** గ్రౌండ్‌లో శూన్యాకాశము, **ఉత్తరం :** ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. 402కి మధ్యనగల శూన్యాకాశము, **దక్షిణం :** గ్రౌండ్‌లో శూన్యాకాశము.

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్థక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **Housing Loan, Mortgage OD, UCPLS** క్రింద మా **కొరిటిపాడు బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 31-08-2023** న నిరర్థక ఆస్తిగా **(NPA)** వర్గీకరించ బడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ [illegible] తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 01-09-2023   సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: "చోల క్రెస్ట్" సి 54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032
శాఖా కార్యాలయం: డో.నం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ 520008. సంప్రదించాల్సిన నం.9177101060- దుర్గా ప్రసాద్.జి

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తాకట్టు పెట్టిన వారు (లు)కి నోటీసు ఇవ్వబడింది, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి భౌతిక స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇక్కడ సూచించబడుతుంది. తాకట్టు ఆస్తులు "ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే" మరియు "ఎక్కడ ఉన్నాయో అక్కడే" పద్ధతిలో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.

పబ్లిక్ ఈ-వేలం ను మేము వెబ్‌సైట్ https://bankauctions.in/ ద్వారా నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఖాతా సంఖ్య మరియు రుణ గ్రహీత, సహ రుణ గ్రహీత, తాకట్టు పెట్టిన వారి పేర్లు	యు/ఎస్ 13(2) డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం మరియు తేది	ఆస్తి/ఆస్తుల వివరణ	రిజర్వు ధర / ధరావత్తు డిపాజిట్ మొత్తం / బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం
లోన్ ఎకౌంట్ నం.లు: X0HEVIJ00001826704 1) రవి కుమార్ తిక్కిశెట్టి. 2) తిక్కిశెట్టి అనుపమా: ఇరువురి చిరునామా: ఫ్లాట్ నం.103, మొదటి అంతస్తు, ఎ బ్లాక్, ఎస్ఎస్ఆర్ ఎన్‌క్లేవ్, ప్రసాదంపాడు, కృష్ణా -521108. 3) వెంకటేశ్వర మిల్క్ మరియు మిల్క్ ప్రొడక్ట్స్, డో.నం.26-2-68ఎ, సాంబమూర్తి రోడ్డు, గాంధినగర్, విజయవాడ, కృష్ణా-520003	08-06-2021 & Rs. 48,80,884.54 as on 05-06-2021	**అంశం నం.1:** కృష్ణా జిల్లా, గుణదల, ఎస్ఆర్‌ఓ ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ ఏరియా, ప్రసాదంపాడు గ్రామం వద్ద ఆర్ఎస్ నం.77/1బి మరియు అలాంటిదే, ప్రసాదంపాడు గ్రామం వద్ద ఉన్న ఖాళీ స్థలం విస్తీర్ణం 353 చ.గ.లు లేదా 295.14 చ.మీ.లు. హద్దులు: తూర్పు: 24 అ.లు వెడల్పు రోడ్డు, దక్షిణం: శామలా అంజనేయులు ఆస్తి, పడమర: ఎస్‌టి.ఆన్స్ స్కూల్, ఉత్తరం: బి-బ్లాక్ ఆస్తి. **అంశం నం.2:** ప్రసాదంపాడు గ్రామం ఆర్ఎస్ నం.77/1బి వద్ద విస్తీర్ణం 353 చ.గ.లు లేదా 295-14 చ.మీ.లు ఖాళీ స్థలం ఉంది, ఇది అంశం నం.1 షెడ్యూల్ ను ఏర్పరుస్తుంది మరియు దీనిలో ఎ-బ్లాక్ లో ఎస్.ఎస్.ఆర్ ఎన్‌క్లేవ్ పేరు మరియు శైలిలో బిల్డర్ ద్వారా ఎస్.ఎస్.ఆర్ ఎన్‌క్లేవ్ పేరు మరియు శైలిలో ఒక అపార్ట్‌మెంట్ నిర్మిస్తోంది మరియు దాని విస్తీర్ణం 33 చ.గ.లు లేదా 27-59 చ.మీ.లు ఫ్లాట్ నం.103 లో పేర్కొనబడని ఉమ్మడి హక్కులు మొదటి అంతస్తు లో 774 చ.గ.లు తో ప్లింత్ ఏరియా + 108 చ.అ.ల కామన్ ఏరియా + 181 చ.మీ.ల బాల్కని ఏరియా + 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా ఏదైతే అంశం నం.2 ఏర్పడిన హద్దులు: తూర్పు: ఓపెన్ టూ స్కై, దక్షిణం: ఓపెన్ టూ స్కై, పడమర: ఫ్లాట్ నం.102, ఉత్తరం: కారిడార్	Rs.23,00,000/- Rs.2,30,000/- Rs.10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం:10-10-2023 ఉ.11.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఇఎమ్‌డి సమర్పణ చివరి తేది:09-10-2023(సా.5.30గం.ల వరకు) ఆస్తి తనిఖీ తేది:07-10-2023 (ఉ.10.00గం.ల నుండి మ. 1.00గం.ల వరకు)

1.ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ వెబ్‌సైట్ https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు సంప్రదించవచ్చు శ్రీ. మహమ్మద్ రహీస్-81240 00030, శ్రీ. 4 క్లోజర్.; సంప్రదించాల్సిన వ్యక్తి : జయ ప్రకాష్ రెడ్డి, ఫోన్ నెం. 8142000064, ఇ మెయిల్ info@bankauctions.in
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం ఇ-వేలంలో పాల్గొనడానికి https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices ని దయచేసి సందర్శించండి.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) కింద ఇది చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ: 20-09-2023 ప్రదేశం: విజయవాడ   సం /- అధీకృత అధికారి, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

మీకోసం

నిమ్మరసం, పంచదార కలిపిన మిశ్రమంతో చేతులను మర్దనా చేసుకుంటే నునుపుగా తయారవుతాయి.

జీవన సౌరభం

అన్నీ తెలిసి ఏ పనీ చేయని వారు ఏమీ తెలియని వారితో సమానం.

స్నేహమంటే ఇదేరా!



రాజుకు లెక్కలంటే భయం. మిగిలిన సబ్జెక్టుల్లో మాత్రం మంచి మార్కులు వస్తాయి. అదే క్లాసు చదువుతున్న సుదర్శన్ ఎప్పుడూ క్లాస్ ఫస్ట్ వస్తాడు. ప్రత్యేకించి లెక్కలలో నూటికి నూరు మార్కులు వస్తాయి. అయితే క్లాసులో తనతో పోటీపడుతూ మంచి మార్కులు తెచ్చుకునే రాజుపై సుదర్శన్‌కు కోపం వుంది. లెక్కల్లో డౌట్లు చెప్పమని రాజు ఎంత బతిమాలినా వినిపించుకోడు. ఒకసారి క్లాసుకు కొత్తగా విక్రమ్ వచ్చాడు. రాజుతో అతనికి స్నేహం కుదిరింది. ఏ రోజు పాఠాలు ఆ రోజు ఇద్దరూ కలిసి చదువుకుంటున్నారు. లెక్కలను కూడా రాజుకు అర్థమయ్యేలా విక్రమ్ చెబుతున్నాడు. ఒకరోజు లెక్కల మాస్టారు ఇచ్చిన హోంవర్కును రాజు, విక్రమ్ మాత్రమే చేశారు. సుదర్శన్ కూడా ఆ రోజు క్లాసులో చెప్పిన లెక్కలు అర్థం కాక హోంవర్కు చేయలేదు.

ఎప్పుడూ బాగా చేసుకొచ్చే సుదర్శన్ హోంవర్కు చేయకపోయేసరికి మాస్టారుకి కోపం వచ్చింది. బాగా తిట్టారు. అందరిముందూ అవమానం జరిగిందని సుదర్శన్ ఆ రోజునుండి చదువుపై శ్రద్ధ పెట్టలేదు. బాగా వెనకపడిపోయాడు. రాజుకు చాలా బాధేసింది. విక్రమ్‌ని తీసుకుని సుదర్శన్ దగ్గరికి వెళ్లాడు.

'సుదర్శన్ నువ్వు బాగా చదివేవాడివి. ఎందుకు ఇలా అయిపోయావు. విక్రమ్ మన క్లాసుకు కొత్తగా వచ్చాడు. అయినా ఎటువంటి అహంకారం లేకుండా మనతో కలిసిపోయాడు. తెలియని విషయాలు కూడా బాగా అర్థమయ్యేలా చెబుతాడు. నేను విక్రమ్‌ని చూసి చాలా నేర్చుకున్నాను. నువ్వు కూడా మాతో స్నేహంగా ఉండు. మునుపటిలా చదువుపై శ్రద్ధ పెట్టు. చదువులో నువ్వు వెనుకబడిపోతుంటే నాకు చాలా బాధగా ఉంది' అని చెప్పాడు. తను ఎంతలా ద్వేషించినా తన మంచి కోసం రాజు పడుతున్న తాపత్రయం చూసి సుదర్శన్ చలించిపోయాడు. స్నేహితుడిని గట్టిగా కౌగిలించుకున్నాడు. ఆ రోజు నుండి రాజు, సుదర్శన్, విక్రమ్ మంచి స్నేహితులయ్యారు. బాగా చదువుకుంటున్నారు.

- కనుమ ఎల్లారెడ్డి, 93915 23027.

నీడను కనిపెట్టండి

పిల్లలూ,
ఇక్కడ నిలబడ్డ ప్రిన్స్ నీడ, తన ఫ్రెండ్స్ నీడల్లో కలిసిపోయింది. ప్రిన్స్‌కు తన నీడ కనిపెట్టడంలో సహాయం చేయరూ!

నేను గీసిన బొమ్మ

వేములవాడ తేజశ్రీ,
9వ తరగతి,
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

స్వీయ రక్షణే ఆయుధం

"ఆడపిల్లలను కాపాడుకుందాం... అమ్మతనానికి విలువిద్దాం" అంటూ ఓ యువతి దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మహిళల సమస్యలపై పనిచేస్తున్నారు. ఆమె పేరు షెర్లీ దేవరపల్లి. వయస్సు 23 సంవత్సరాలు. అయితేనేం... 'మీకు నేనున్నా' అంటూ ఒంటరి మహిళలు, సెక్స్‌వర్కర్లు, గృహహింస బాధితులకు భరోసా ఇస్తున్నారు. ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో ఆమె ఎంఎ సోషల్ వర్క్ కోర్సు పూర్తిచేశారు. ప్రాథమిక విద్యాభ్యాసం తమిళనాడులోనే జరిగింది. అమ్మానాన్నలు కృష్ణా జిల్లా ఉయ్యూరు పట్టణంలో నివాసం ఉంటున్నారు. షెర్లీ సేవా ప్రస్థానం ఇదీ ...

హైదరాబాద్‌లోని నారాయణ ఐఎఎస్ అకాడమీలో షెర్లీ బిఎ డిగ్రీ చదువుతున్న రోజులు. రోజూ మహిళలపై జరిగిన అఘాయిత్యాల గురించి వీడియోలో చదివి, చూసి చలించిపోయారు. మహిళల రక్షణ కోసం ఏమైనా చేయాలని నిర్ణయించుకున్నారు. దీని కోసం తల్లిదండ్రులు జ్ఞానమణి, ఆనంద్‌కుమార్ సహకారంతో 'ది గుడ్‌విన్ చారిటబుల్ ట్రస్ట్'ను ఆమె స్థాపించారు.

2020 వరదల్లో హైదరాబాదులో మురికివాడలైన చాదర్‌ఘాట్, మియాపూర్, నిజాంపేట, లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతాలు పూర్తిగా వరదల్లో మునిగిపోయాయి. ఇక్కడికి వెళ్లటానికి ఎవరూ సాహసించలేదు. ఈ సమయంలో షెర్లీ తనతోపాటుగా వాలంటీర్లు భానుతేజ, మోనిక బాశెట్టి, దివ్యాంశ్, హృతిక్, గణేషన్ ఈశ్వర్, అనిల్ హృషిల సహాయంతో బాధితుల ఆకలి తీర్చే ప్రయత్నం చేశారు. తొలిరోజే చాదర్‌ఘాట్‌లో 100, నిజాంపేటలో 60, లోయర్ ట్యాంక్ బండ్‌లో 200 మందికి ఆహారాన్ని పంచారు. షెర్లీ తనకు వచ్చిన కళను వనరుగా ఉపయోగించారు. 'స్కెచెస్ వేయించుకోండి.. డబ్బు ఇవ్వండి... ఆ డబ్బుతో వరద బాధితులకు సాయం చేస్తాం' అంటూ ఇచ్చిన నినాదానికి మంచి స్పందన వచ్చింది. చాలామంది తమ స్కెచెస్ వేయించుకుని పరోక్షంగా వరద బాధితుల ఆకలిని తీర్చారు.

అనాథలకు ఆపన్నహస్తం

కరోనా సమయంలో దేశవ్యాప్తంగా 9 వేల ఆశ్రమాలకు విరాళాలు ఆగిపోవటంతో భోజనం పెట్టడానికి సైతం ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకున్నారు. 'షేర్ లవ్ విత్ రాఖీ' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొచ్చారు. అప్పట్లో రక్షాబంధన్ సందర్భంగా 20 ఆశ్రమాల పిల్లలకు ఆకలి తీర్చేందుకు తనవంతుగా కృషిచేశారు. రాఖీ కట్టించుకున్న వారంతా రూ.11 విరాళంగా ఇవ్వాలని కోరగా చాలామంది స్పందించారు. ఇలా ఒక్కో ఆశ్రమానికి రూ.5000 విరాళంగా అందించారు.

మహిళల ఆత్మస్థైర్యానికి కరాటే దోహదం

మహిళలకు స్వీయ రక్షణే ఆయుధమని, స్వీయ రక్షణ కోసం ప్రతి యువతీ, మహిళా కరాటే నేర్చుకోవాలని షెర్లీ అంటారు. కరాటేలో బ్లాక్ బెల్ట్ పొందిన ఆమె దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థినులకు కరాటే తరగతులను ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఆమె ద్వారా ఇప్పటికే సుమారు 20 వేల మంది కరాటే శిక్షణ పొందారు. బాలికలు, యువతులు, మహిళలకు లైంగిక విద్య, ఆత్మస్థైర్యం, ఆర్థిక స్వాతంత్ర్యం, లింగవివక్ష, చదువు, ఉద్యోగం, ఉపాధి, కెరీర్‌గైడెన్స్, స్వయం ఉపాధి, కుట్టు శిక్షణ తదితర అంశాలపై శిక్షణా తరగతులను కొనసాగిస్తున్నారు.

మహిళల హక్కులపై లఘుచిత్రం

తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌తోపాటు రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్ తదితర ప్రాంతాల్లోని మురికివాడ ప్రాంతాల్లో పర్యటించి అక్కడి మహిళలు పడుతున్న సామాజిక సమస్యలపై పలుసార్లు అధ్యయనం చేశారు. ఢిల్లీ, ముంబై వంటి ప్రాంతాల్లోని సెక్స్ వర్కర్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'ఎట్రాక్టివ్ సిటీస్ ఎగెనెస్ట్ విమెన్' పేరుతో ఓ లఘు చిత్రం రూపొందించారు. ఆమె పర్యటించిన అన్ని ప్రాంతాల్లో దీనిని ప్రదర్శిస్తున్నారు. ఇందులో గృహహింస, లైంగిక వేధింపుల గురించి మహిళలు విముక్తి పొందే మార్గాలు, పోలీసు కేసులు, చట్టపరమైన అంశాలపై చూపించారు. మంచి స్పర్శ.. చెడు స్వర్శ గురించి తెలియజేసేలా కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని కడప, అనంతపురం, శ్రీకాకుళం తదితర వెనుకబడిన ప్రాంతాలు, మురికివాడల్లో నివసించే యువతులు, మహిళలకు ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్లు పంపిణీ చేస్తున్నారు.

- యడవల్లి శ్రీనివాసరావ

మహిళల హక్కులకోసం ...

మాకు ఒక తయారీ సంస్థ ఉంది. దానిని అమ్మానాన్న చూసుకుంటారు. వారిచ్చే ప్రోత్సాహంతోనే నేను సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నా. రాష్ట్రాల్లో పర్యటించి, కరాటే శిక్షణ ఇస్తున్నా. ఓసారి తమిళనాడులోని ఓ మారుమూల ప్రాంతానికి వెళ్లినప్పుడు అక్కడి పాఠశాలలో 50 మంది కన్నా తక్కువమంది పిల్లలు ఉండటం గమనించాను. డిజిటల్ పద్ధతిలో చదువు చెబితే పిల్లలు వస్తారని భావించా. కాలేజీలో నేను, నా స్నేహితులు గీచిన చిత్రాలను మహిళా దినోత్సవం రోజున అమ్మకానికి పెట్టాం. దాదాపు రూ.16 వేలు వరకూ వచ్చాయి. ఆ డబ్బును స్మార్ట్ టెక్నాలజీకి ఉపయోగించా. ఈ కార్యక్రమాన్ని విస్తృతం చేయాలనే ఉద్దేశంతో ఆ తర్వాత 'ది గుడ్‌విన్ చారిటబుల్ ట్రస్ట్' ప్రారంభించా. దీనిద్వారా 'డిజిటల్ డ్రీమ్' అనే ప్రాజెక్టును చేపట్టిన తెలుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధనతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాను. మహిళలపై వేధింపుల నిరోధానికి గాను కేంద్ర ప్రభుత్వానికి, పలు రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు అందించాము.

- షెర్లీ దేవరపల్లి
గుడ్‌విన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు

అమెజాన్ ప్రైమ్‌లో 'కుమారి శ్రీమతి'

నిత్యా మీనన్ నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'కుమారి శ్రీమతి'. గోమ్టేష్ ఉపాధ్యే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ సెప్టెంబర్ 28న అమెజాన్ ప్రైమ్‌లో తెలుగుతో పాటు తమిళ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సిరీస్‌లో మొత్తంగా ఏడు ఎపిసోడ్స్ ఉండనున్నాయి. ఈ సిరీస్‌లో నిత్యా మీనన్‌తో పాటు నిరుపమ్, గౌతమీ, తిరువీర్, తాళ్లూరి రామేశ్వరి, నరేష్, మురళీ మోహన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వైజయంతి ఎంటర్‌టైన్మెంట్స్‌కు సంబంధించిన నిర్మాణ సంస్థ ఎర్లీ మాన్సూన్ టేల్స్ ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించింది.

అల్లు అర్జున్ మైనపు విగ్రహం

ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్న అల్లు అర్జున్‌కు మరో అరుదైన గౌరవం దక్కినట్లుగా సమాచారం. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే లండన్‌లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో అతడి మైనపు విగ్రహం కొలువుదీరనున్నట్లు సమాచారం. ఈ విగ్రహానికి సంబంధించిన కొలతలు ఇవ్వడం కోసం బన్నీ లండన్‌కు వెళ్లనున్నారట. ఇదే నిజమైతే ఈ ఘనత సాధించిన మరో దక్షిణాది నటుడిగా అల్లు అర్జున్ నిలుస్తాడు. ఇప్పటికే టాలీవుడ్‌కు చెందిన ప్రభాస్, మహేశ్‌బాబు మైనపు విగ్రహాలు మేడమ్ టుస్సాడ్స్‌లో కొలువు దీరిన విషయం తెలిసిందే.

విజయ్ ఆంటోని కుమార్తె ఆత్మహత్య

తమిళ హీరో విజయ్ ఆంటోనీ పెద్ద కుమార్తె (16) చెన్నైలోని తన నివాసంలో మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఉదయాన్నే ఇంట్లో వాళ్లు చూసేసరికి ఆమె ఉరేసుకుని కనిపించగా.. వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చెన్నైలోని ఓ ప్రయివేటు పాఠశాలలో ఆమె 12వ తరగతి చదువుతోంది. ఆంటోని నిర్మాత ఫాతిమాను 2006లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబంలో విషాదం అలముకొంది.

'జవాన్'ను ఆస్కార్‌కు పంపుతా : అట్లీ

'నాకు 'జవాన్'ను ఆస్కార్‌కు తీసుకెళ్లాలనే కోరిక ఉంది. ఈ విషయంపై షారుక్‌తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటా'నంటూ దర్శకుడు అట్లీ ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. 'ఓ సినిమా వెనుక ఎంతో మంది శ్రమ ఉంటుంది. అలా కష్టపడి పనిచేసిన ప్రతి దర్శకుడు, టెక్నిషియన్స్, నటీనటులు.. సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరూ దానికి అవార్డులు రావాలనే కోరుకుంటారు. 'గోల్డెన్ గ్లోబ్, ఆస్కార్, నేషనల్ అవార్డు.. ఇలా ఏ పురస్కారం వచ్చినా అంతా సంతోషిస్తారు' అంటూ వ్యాఖ్యానించారు. ఈ సినిమాలో షారుక్‌ఖాన్, నయనతార, విజయ్ సేతుపతి, ప్రియమణి, సాన్యా మల్హోత్ర తదితరులు నటించారు.

రాజమౌళి సమర్పణలో ఇండియన్ సినిమా



'ఈ కథ విన్న వెంటనే నేను భావోద్వేగానికి గురయ్యాను. బయోపిక్‌లను రూపొందించడం చాలా కష్టం. అలాంటిది భారతీయ సినిమాపై బయోపిక్‌ను చిత్రీకరించాలంటే అది మరింత సవాళ్లతో కూడుకున్నది. ఈ చిత్ర యూనిట్ ఆ సవాళ్లకు సిద్ధంగా ఉంది. ఇలాంటి సినిమాను సమర్పిస్తున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది' అని రాజమౌళి అన్నారు. ఇండియన్ సినిమా ఎక్కడ పుట్టింది? దానికి మూలం ఏంటి అనే కథతో 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమా తెరకెక్కనుంది. ఇండియన్ సినిమాకు ఆద్యుడైన 'దాదా సాహెబ్ ఫాల్కే' గురించి ఇందులో చూపనున్నారు. నితిన్ కక్కర్ దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాను ఎస్ఎస్ కార్తికేయ, వరుణ్ గుప్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన చిత్రం రాజమౌళి సమర్పణలో రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ ఆయన పైవిధంగా ట్వీట్ చేశారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రంలో భారతీయ సినిమా పుట్టుక, ఎదుగుదల చూపించనున్నారు. ఆరు భాషల్లో ఈ చిత్రం తెరకెక్కుతోంది.

'పా పా'గా తమిళ బ్లాక్ బస్టర్

తమిళంలో విజయవంతమైన 'దా దా' చిత్రం ఇప్పుడు తెలుగులోకి కూడా రాబోతుంది. ఒలింపియా మూవీస్ సంస్థ ఎస్ అంబేత్ కుమార్ సమర్పణలో తెలుగులో శ్రీమతి నీరజ సమర్పిస్తున్నారు. పాన్ ఇండియా మూవీస్, జె కె ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా ఎమ్మెస్ రెడ్డి నిర్మాతగా శ్రీకాంత్ నూనెపల్లి, శశాంక్ చెన్నూరు సహ నిర్మాతలుగా ఈ చిత్రాన్ని తెలుగులో 'పా పా' గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తమిళంలో మంచి యూత్‌ఫుల్, లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలిచి కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేసిన 'దా దా' చిత్రాన్ని 'పా పా'గా తెలుగులో తీసు కొస్తున్నాం. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని ప్రోత్సహించడంలో ముందుంటారు. ఈ చిత్రాన్ని కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నామ'ని నిర్మాత మీడియా సమావేశంలో మాట్లాడారు. కవిన్, అపర్ణా దాస్, మోనికా చిన్నకోట్ల, ఐశ్వర్య, భాగ్యరాజా, వి టి వి గణేష్ తారాగణంగా ఈ చిత్రం రానుంది.

20నెలల తర్వాత..

అశ్విన్‌కు వన్డేల్లో చోటు

ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ

ముంబయి: టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ వన్డేల్లో 20 నెలల తర్వాత మళ్లీ చోటు దక్కించుకున్నాడు. ఈనెల 22నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి రెండు వన్డేలకు భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) జట్టును ప్రకటించింది. ఇందులో అశ్విన్‌కు చోటు దక్కగా.. మూడో వన్డేకు స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. 37ఏళ్ల అశ్విన్ 2022, జనవరిలో దక్షిణాఫ్రికాతో చివరిసారిగా వన్డేల్లో ఆడాడు. కెరీర్‌లో 113వన్డేలు ఆడిన అశ్విన్.. 33.49 యావరేజ్‌తో 151వికెట్లు తీశాడు. అలాగే 63ఇన్నింగ్స్‌లో 707పరుగులు చేశాడు. 2010లో శ్రీలంకపై వన్డేల్లో అరంగేట్రం చేసిన అశ్విన్ 2011లో వన్డే ప్రపంచకప్ నెగ్గిన భారతజట్టులో సభ్యుడు. వరల్డ్ కప్ ముందు సొంత గడ్డపై సెప్టెంబర్ 24న ఆసీస్‌తో వన్డే సిరీస్ షురూ కానుంది. ఇక ఆసీస్‌తో తొలి రెండు మ్యాచ్‌లకు కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్‌లకు సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. ఈ రెండు మ్యాచుల్లో కేఎల్ రాహుల్ సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగనుంది. వన్డే ప్రపంచ కప్ ముగిసిన తర్వాత నవంబర్ 23నుంచి ఆస్ట్రేలియాతో ఐదు టి20ల సిరీస్ జరగనుంది.

సూర్యకుమార్‌కూ కీలకమే..

మిస్టర్ 360డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్‌కూ ఈ సిరీస్ కీలకంగా మారనుంది. ఆసీస్ చేతిలో గోల్డెన్ డక్స్‌తో చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. అప్పట్లో సూర్యపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. అయితే.. మేనేజ్‌మెంట్ మాత్రం అతడిపై నమ్మకం ఉంచింది. సంజూ శాంసన్‌ను కాదని వరుసగా చాన్స్‌లు ఇస్తోంది. కోచ్, కెప్టెన్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని సూర్య నిలబెట్టుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ క్రమంలో సూర్యకుమార్... ఈసారి ఆసీస్‌పై ఎలా రాణిస్తాడో అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకున్న సూర్యకుమార్.. ఆస్ట్రేలియా బౌలర్లపై విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడితే వన్డే చోటు ఖాయం కానుంది.

తొలి రెండు వన్డేలకు భారతజట్టు : కేఎల్ రాహుల్(కెప్టెన్), శుభ్‌మన్, గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్, జడేజా, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, సిరాజ్, షమీ, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అశ్విన్, వాషింగ్టన్ సుందర్.

వన్డే సిరీస్..

22(శుక్ర)	:	తొలి వన్డే(మొహాలీ)
24(ఆది)	:	రెండో వన్డే(ఇండోర్)
27(బుధ)	:	మూడో వన్డే(రాజ్‌కోట్)

సినీ హీరో రజనీకాంత్‌కు బిసిసిఐ సెక్రటరీ జె షా మంగళవారం ఐసిసి వన్డే ప్రపంచకప్ గోల్డెన్ టికెట్‌ను అందించారు. ఆ ఫొటోను బిసిసిఐ ట్విటర్‌లో పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో 'తలైవా @ ఐసిసి అని ప్రకటించేందుకు సంతోషిస్తున్నాము. 2023 వన్డే ప్రపంచకప్‌కు ఆయన విశిష్ట అతిథిగా విచ్చేస్తారు' అని పేర్కొంది.

15పరుగులకే కుప్పకూలిన మంగోలియా

హాంగ్జూ(చైనా): ఆసియా క్రీడల క్రికెట్ సంచలనం నమోదైంది. టి20 ఫార్మాట్‌లో జరుగుతున్న మహిళల క్రికెట్‌లో మంగళవారం ఇండోనేషియా జట్టు మంగోలియా జట్టును కేవలం 15పరుగులకే ఆలౌట్ చేసింది. ఇండోనేషియా నిర్దేశించిన 188పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మంగోలియాను కేవలం 10ఓవర్లలో 15పరుగులకే ఆలౌట్ చేసింది. ఆ జట్టులోని ఏడుగురు డకౌట్ కావడం విశేషం. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇండోనేషియా జట్టు 4 వికెట్ల నష్టానికి 187పరుగుల భారీస్కోర్‌ను చేసింది. ఇందులో 49పరుగులు అదనపు పరుగుల రూపంలో వచ్చాయి. అందులో ఏకంగా 38వైడ్లు మంగోలియా బౌలర్లు వేయడం మరో విశేషం. ఓటమి అనంతరం మంగోలియా కోచ్ డేవిడ్ తలాల్లా మాట్లాడుతూ.. తమ జట్టులో అందరూ 19ఏళ్ల సగటు వయసులోపు వారేనని, కొద్ది పరిమిత వనరులతోనే ఈ క్రీడాంశం బరిలోకి దిగామన్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో మంగోలియా జట్టుకు ఇదే తొలి మ్యాచ్. ఈసారి ఆసియా క్రీడల్లో క్రికెట్, వాలీబాల్, బీచ్‌వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడాంశాలకు చోటు దక్కింది. ఈనెల 23నుంచి ఆసియా క్రీడలు అధికారికంగా ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

భారత ఫుట్‌బాల్ జట్టుకు నిరాశ

తొలి లీగ్ మ్యాచ్‌లో చైనా చేతిలో ఓటమి

హాంగ్జూ(చైనా): ఆసియా క్రీడల పురుషుల ఫుట్‌బాల్‌లో భారత జట్టుకు నిరాశ తప్పలేదు. గ్రూప్-ఎలో భాగంగా మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ 1-5 గోల్స్ తేడాతో ఆతిథ్య చైనా చేతిలో ఓటమిపాలైంది. మ్యాచ్ అరంభం నుంచే చైనా ఆటగాళ్లు దూకుడుగా ఆడారు. తొలి అర్థ భాగంలో చైనా 1-0 ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత భారత ఆటగాడు రాహుల్ కేపీ గోల్ చేయడంతో స్కోర్ 1-1గోల్స్‌తో సమమైంది. ఇక రెండో అర్థ భాగంలో చైనా జట్టు చెలరేగి ఆడింది. ఈ అర్థభాగంలో చైనా ఆటగాళ్లు ఏకంగా నాలుగు గోల్స్ చేశారు. సొంత గడ్డపై వరుసగా మూడు ట్రోఫీల్లో చాంపియన్‌గా నిలిచిన టీమిండియాకు ఇది రెండో ఎదురుదెబ్బ.

వాలీబాల్‌లో కంబోడియాపై గెలుపు..

వాలీబాల్ పోటీల్లో భారత పురుషుల జట్టు 3-0తో కంబోడియాపై గెలుపొందింది. భారత్‌కంటే తక్కువర్యాంక్‌గల కంబోడియాపై భారత్ 25-14, 25-13, 25-19తో గెలిచింది. పూల్-సిలో ఉన్న భారతజట్టు బుధవారం 27వ ర్యాంకర్ దక్షిణ కొరియాతో తలపడనుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68